RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :338 ఆదివారం , ఏప్రిల్ 5 , 2026, పేజీలు -20 వెల :5/-

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. - మిగతా2లో

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

బాసర ఆలయ అభివృద్ధి పై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ. 225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. - మిగతా2లో

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. - మిగతా2లో

# దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ సీట్లు తగ్గుతాయనే ప్రచారం పై స్పందించిన మోదీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

జనాభా నియంత్రణ వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్ సభ సీట్లను కోల్పోతాయనే వాదనలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. పథనంథిట్టలోని తిరువల్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని - మిగతా2లో

# ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

## మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈ సారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి - మిగతా2లో

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయం పై దాడి తీవ్రంగా ఖండించిన హరీష్ రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. - మిగతా2లో

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

## బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహాపలు అంశాల పై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు– 66 హామీల - మిగతా2లో

# ఆమ్ ఆద్మీ పార్టీకి ‘ధురంధర్‘ డైలాగ్‌తో కౌంటర్ ఇచ్చిన రాఘవ్ చద్దా



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తనను రాజ్యసభలో ఉపనేత పదవి నుంచి తొలగించడంతో ఆమ్ ఆద్మీ పార్టీపై ఆ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ‘ధురంధర్‘చిత్రం డైలాగ్‌తో విమర్శలు గుప్పించారు. “గాయపడ్డాను కాబట్టి మరింత దృఢంగా మారాను“ అనే డైలాగ్‌తో ఆమ్ ఆద్మీ పార్టీకి కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆయన వీడియోను షేర్ చేశారు. రాఘవ్ చద్దాను ఉపనేత పదవి నుంచి తొలగించడంతో ఆయనకు, ఆమ్ ఆద్మీ పార్టీకి - మిగతా2లో

# 51 రోజులుగా కౌన్సిలర్లను ఊరికి, పండగలకు దూరం చేశారు




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

నేడు జరగనున్న క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ - మిగతా2లో

# తప్పు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా: సీఐడీ విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి సవాల్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన భార్య శాలినిరెడ్డిలను సీఐడీ అధికారులు విచారించారు. హైదరా బాద్‌లోని సీఐడీ కార్యాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు ఈ విచారణ కొనసాగింది. విచారణ ప్రక్రియ మొత్తాన్ని అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క– సారలమ్మ జాతర సందర్భంగా జరిగిన గొడవ, - మిగతా2లో

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. ఇలావుంటే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

-మొదటిపేజీ తరువాయి

ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహి స్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ సీట్లు తగ్గుతాయనే ప్రచారం పై స్పందించిన మోదీ

-మొదటిపేజీ తరువాయి

పథనంథిట్టలోని తిరువల్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్డీయే అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం అంశంతో భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకువస్తుందని అన్నారు. ఇది శబరిమలకు ప్రత్యేక అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. దీని ద్వారా స్థానిక వ్యాపారాలు ఊపందుకుంటాయని, యువతకు కొత్త ఉపాధి మార్గాలు వస్తాయని ఆయన అన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీకి 'ధురంధర్' డైలాగ్‌తో కౌంటర్ ఇచ్చిన రాఘవ్ చద్దా

-మొదటిపేజీ తరువాయి

రాఘవ్ చద్దాను ఉపనేత పదవి నుంచి తొలగించడంతో ఆయనకు, ఆమ్ ఆద్మీ పార్టీకి మాటల యుద్ధం సాగుతోంది. పార్టీ నేతల ఆరోపణలపై ఆయన స్పందించారు. తనపై పథకం ప్రకారమే పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని, అనుకోకుండా జరిగినది కాదని అన్నారు. పార్టీ నాయకులు తనపై మూడు ఆరోపణలు చేశారని, కానీ ఎందులోనూ వాస్తవం లేదని అన్నారు. ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేసినప్పుడు పార్టీ నేతలతో కలిసి బయటకు వెళ్లలేదనే ఆరోపణల్లో నిజం లేదని రాఘవ్ చద్దా తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా తీసుకువచ్చిన తీర్మానంపై తాను సంతకం చేయడానికి తిరస్కరించాననేది కూడా వాస్తవం కాదని అన్నారు. మోదీకి భయపడి తాను ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నానని ఆరోపణలు చేస్తున్నారని, కానీ ఏ విషయంలో భయపడ్డానో చెప్పాలని నిలదీశారు. జీఎస్టీ, పంజాబ్ నీటి సమస్యలు, భారత రైల్వేలో ఇబ్బందులు వంటి అనేక సమస్యలను సభలో లేవనెత్తినట్లు తెలిపారు. ప్రజల తరఫున ప్రభుత్వంతో పోరాడేందుకు తాను సభకు వెళుతున్నానని అన్నారు. కానీ అక్కడ గందరగోళం సృష్టించి, కుర్చీలు విరగ్గొట్టడానికి కాదని అన్నారు.

# తప్పు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా: సీఐడీ విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి సవాల్

-మొదటిపేజీ తరువాయి

సీఐడీ విచారణ ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ఏదైనా తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచే తప్పుకుంటాను. కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తే లొంగిపోయే ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించడాన్ని ఆయన తప్పుబట్టారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని... ఇప్పుడు పెట్టిన కేసులన్నీ అప్పుడు తిరగబడతాయని అధికారులను, ప్రభుత్వాన్ని ఉద్దేశించి హెచ్చరించారు. రాజకీయ కక్షతోనే తన భార్యకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

-మొదటిపేజీ తరువాయి

బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

-మొదటిపేజీ తరువాయి

వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేక పోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్–సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయం పై దాడి

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్టాల్లో్ర పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్టాల్ర ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు– 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# 51 రోజులుగా కౌన్సిలర్లను ఊరికి, పండగలకు దూరం చేశారు

-మొదటిపేజీ తరువాయి

నేడు జరగనున్న క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి వివేక్ నేరుగా రంగంలోకి దిగి తమ పార్టీ కౌన్సిలర్లను కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, ఒక్కో కౌన్సిలర్‌కు రూ. 3 కోట్లు ఆఫర్ చేశారని ఆరోపించారు. క్యాతనపల్లిని రావణకాష్ఠం చేశారని, తమపై రాళ్ల దాడులు చేయించడమే కాకుండా 51 రోజులుగా కౌన్సిలర్లను ఊరికి, పండగలకు దూరం చేశారని బాల్క సుమన్ మండిపడ్డారు. వందలాది మంది పోలీసులను పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిక సజావుగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ అక్రమాలకు పాల్పడకుండా, ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. పోలీసుల అండతో అక్రమాలకు పాల్పడితే ఊరుకోబోమని హెచ్చరించారు. మరోవైపు, ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లిలో బీఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంది. దాదాపు 650 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో బారికేడ్లు నిర్మించి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ అంబర్ కిశోర్ ఝూ హెచ్చరించారు.

# ముదిరాజ్ సంఘం ఆరోగ్య ఉపకేంద్రం భవనాలు ప్రారంభం

**-ఎమ్మెల్యే పోచారం ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చేతుల మీదుగా**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4 .





కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనాల ప్రారంభోత్సవాలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ స్థానిక సర్పంచ్ ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం మాట్లాడుతూ... గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనానికి 20 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు బాలింతల వృద్ధులకు చికిత్స నిమిత్తం 20 లక్షల నిధులతో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మాణం చేపట్టి ఈ భవనాలు స్థానిక సర్పంచ్ తో పాటు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. కలిసిమెలసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులందరికీ ఇండ్లను మంజూరు చేస్తానని సభలో హామీ ఇచ్చారు. ముదిరాజ్ గ్రామ సంఘం అధ్యక్షులు కోటగిరి సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ వివిధ గ్రామాల సర్పంచులతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయ అధికారులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ముద్రాసంగ నాయకుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పాల గంగారం నిజామాబాద్ మేయర్ తుల ఉమారాణి రమేష్ ఉమ్మడి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు ఉప సర్పంచ్ కమలాబాయి వార్డు మెంబర్ కోటగిరి సతీష్ కుమార్ కోటగిరి మండలం సర్పంచుల పోరం అధ్యక్షులు బర్ల మధుకర్ వివిధ గ్రామాల సర్పంచులు కొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోటగిరి సుదర్శన్ ఉపాధ్యక్షులు ఇట్టే బాలయ్య ముదిరాజ్ కమిటీ సభ్యులు మండల ప్రజా ప్రతినిధులు మైనార్టీ నాయకులు మండలంలోని వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు నియోజక వర్గాన్ని ఆదివాసీ నియోజక వర్గంగా ప్రకటించాలి

**-సీపీఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకుడు దనసరి గోపన్న డిమాండ్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 04.(తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియోజక వర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్న నేపథ్యం లో, పాత తాలూకా, సమితిగా పరిపాలనను అందించినటువంటి, గూడూరును నియోజకవర్గం గా ఏర్పాటు చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా, గూడూరు మండల కేంద్రంగా రాజకీయ విస్తారంగా చర్చలు కొనసాగుతున్నాయి. ఇటీవలే నుండి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో, దేశ వ్యాప్తంగా అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాలు పెంచాలని ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా భూర్జువా పాలక వర్గాలు నూతన నియోజక వర్గాలను ఏర్పాటు చేసుకోవడానికి, రాజకీయ ప్రచారం చేసి మా ప్రభుత్వం హయాంలో నూతన నియోజక వర్గాలు అయ్యాయని రాజకీయ లబ్ది పొందేందుకు కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు ప్రయత్నాలను ముమ్మరం చేస్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ధనసరి గోపన్న మాట్లాడుతూ... న్యాయ బద్దంగా నియోజక వర్గాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతిపానలను తీసుకురావాలి. ఇందులో భాగంగా సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ ఏజెన్సీ మండలాలను, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరులో కలిపి, గూడూరు ను ఆదివాసీ నియోజక వర్గంగా ప్రకటించాలని, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రతిపాదిస్తూ... డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ నియోజక వర్గంలో గూడూరు, పాకాల కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల, కేసముద్రం మండలాలను కలిపి, గూడూరు నియోజక వర్గంను ఆదివాసీ ప్రాంత నియోజక వర్గంగా ఏర్పాటు చేసి ప్రకటించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కోరుతున్నదని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను గతంలో ఏప్రిల్ ఒకటవ తారీకు బుధవారం రోజున, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పై విధంగా ఓ పార్టీ వైఖరిని స్పష్టం చేశామని తెలిపారు. పైన పేర్కొన్న విధంగా గూడూరు నియోజక వర్గంను ఆదివాసీ నియోజక వర్గంగా ప్రకటించే విధంగా ఆదివాసీ ప్రజానికం ఉద్యమం కొనసాగించాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకుడు దనసరి గోపన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గూడూరు మండల ఇన్చార్జి జోగా రణధీర్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కొత్తగూడ మండల ఇన్చార్జి వల్లెపు సాంబరాజు, కొత్తగూడ మండల నాయకుడు లక్ష్మయ్య, పివైఎల్ జిల్లా కమిటీ సభ్యుడు జాటోత్ మధు, రైతు కూలీగూడూరు మండల కార్యదర్శి పడిగే శ్రీను, రైతు కూలీ సంఘం మండల నాయకుడు మన్నెం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామాలయం పాలక మండలి సభ్యుడికి ఘన సన్మానం

మంగపేట, ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక)



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా ఇటీవల నియమితులైన పూజరి సురేంద్రబాబును పెరిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని చెరుపల్లి గ్రామంలో ఉన్న కోదండ రామాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో సురేంద్రబాబును సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించి,పుష్పగుచ్ఛాలు అందజేశారు.

**మంత్రి సీతక్కకు ధన్యవాదాలు:**

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా, నమ్మకంగా పనిచేస్తున్న సురేంద్రబాబు సేవలను గుర్తించి, ఆయనకు ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సురేంద్రబాబు నియామకం పట్ల స్థానిక పెరిక సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చ ముకుందం, అచ్చ వెంకన్న, బరపాటి నర్సింహారావు, అచ్చ నరేష్, సంతసాని భద్రయ్య, అచ్చ రమేష్, రాగం శ్రీనివాస్, అచ్చ జయప్రకాష్, ముత్తినేని రాజేశ్వరరావు, దొంగరి నాగేష్, పూజరి రమేష్, పూజరి భాస్కర్, ముత్తినేని సత్యనారాయణ, ముత్తినేని భాస్కర్ రావు, తిప్పని సురేందర్, అచ్చ మహేష్, మంచాల నాగయ్య, మంచాల లక్ష్మయ్య, అచ్చ శ్రీను, పోకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**-మంగపేట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు**

మంగపేట,ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక)



మేడారంలో పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడు వివన్ విషయంలో జరిగిన సంఘటన అత్యంత హృదయ విదారకమని, ఆ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచిన రాష్ట్ర మంత్రి సీతక్కపై విమర్శలు చేయడం తగదని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంత్రి సీతక్కపై అసహనం, అసూయతో మాజీ నేత ఏరువా సతీష్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, ఆయన బాధ్యతారాహిత్యానికి ఇవి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలుడి వైద్య ఖర్చుల బాధ్యతను స్వయంగా స్వీకరించి మంత్రి సీతక్క తన మానవత్వాన్ని చాటుకున్నారని, ఒక యాదృచ్ఛిక సంఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సతీష్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనాన్ని బహిర్గతం చేస్తోందని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ములుగు ప్రాంతానికి మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చూపించే ఒక్క స్పష్టమైన ఉదాహరణ అయినా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఇతరుల కృషిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సతీష్ రెడ్డికి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. మంత్రి సీతక్క కృషితో నేడు మేడారం అభివృద్ధి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని, అటువంటి నాయకురాలిపై అసత్య ఆరోపణలు చేయడం అంటే ములుగు ప్రజల విజ్ఞతను అవమానించడమేనని పేర్కొన్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో జంపన్న వాగు ఉద్ధృతంగా ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు సతీష్ రెడ్డి ఎక్కడా కనిపించలేదని, అప్పుడు ప్రాణాలకు తెగించి ప్రజల మధ్య నిలబడి సహాయం చేసింది మంత్రి సీతక్క మాత్రమేనని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు, వ్యక్తిగత విమర్శలు మానుకుని బాధ్యతాయుతంగా మాట్లాడాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే ప్రజాస్వామ్య పద్ధతిలో సతీష్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# భూపాలపట్నం గ్రామంలో తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి కార్యక్రమం

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 4.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, భూపాలపట్నం పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో అత్యంత ప్రముఖమైన తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి పథక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా అత్యంత వెనుకబడిన బలహీన కుటుంబాలను గుర్తించి, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం, నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగు పరచడశీ, సుస్థిర జీవనోపాధిని కల్పించడం ద్వారా ఆర్థిక బలాన్ని చేకూర్చడమే లక్ష్యంగా భూపాలపట్నం గ్రామంలో తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ తోలెం స్వప్నకు సిఆర్పి అఫ్జల్ ఖాతం తెలిపారు. భూపాలపట్నం గ్రామపంచాయతీలో సర్పంచ్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో అత్యంత పేదలను గుర్తించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ద్వారా వారి కుటుంబాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చని తెలిపారు. అత్యంత పేదలను గుర్తించి వారి అభివృద్ధికి ప్రణాళికలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు కలసి ప్రారంభించారు .ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ..... రైతులందరూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు ."ఏ" గ్రేడ్ రకం ధర 2389 కింటాకు, "బి" గ్రేడ్ రకం 2369 కింటాకు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దళారులను నమ్మి రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించరాదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు పుప్పాల గంగారం కోర్ర రవి నాయక్ కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు భాస్కర్ ఫారం సర్పంచ్ కనకమేడల శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి రాజు ఏఈఓ సతీష్ కుమార్ సహకార సంఘ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ పుష్ప తహసిల్దార్ గంగాధర్ ఏఈఓ సతీష్ అనిల్ కులకర్ణి మాజీ డైరెక్టర్లు పులిచర్ల లక్ష్మారెడ్డి కృష్ణారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు మండల ప్రజా ప్రతినిధులు కొత్తపల్లి సహకార సంఘ సీఈఓ కమలేష్ సహకార సంఘ సిబ్బంది సైదయ్య గంగారం గణేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిజిజెన్ కో పోటీలో సత్తా చాటిన బిటిపిఎస్ కళాకారులు



తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, ఏప్రిల్ 4.

తెలంగాణ జనరేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ సర్కిల్, కల్చరల్ విభాగంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కళాకారులు సత్తా చాటారు. ఈ సందర్భంగా విజయం సాధించిన కళాకారులను చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న అభినందించారు. జానపద పాటల విభాగంలో సిద్దెల హుస్సేన్ (ప్రథమ), వీరమణి (తృతీయ ), నాటికల విభాగంలో(ద్వితీయ ), ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టుగా బహుమతులు సాధించిన వారిని అభినందించిన సీఈ బిచ్చన్న మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులలో కళాకారులకు కొదవలేదని, ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తూనే పనిచేస్తున్న సంస్థ ఖ్యాతిని కూడా, నలు దిశలా మీ కలల ద్వారా వ్యాపింప చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి టి పి ఎస్, స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తి నరసింహ, కళాకారుల కెప్టెన్ సిద్దెల హుస్సేన్,వీరమణి, ధనలక్ష్మి, రమాదేవి, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## గూడూరు సి ఐ ని మర్యాద పూర్వకంగా కల్సిన తుడుందెబ్బ, ఏ టి ఎఫ్. నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 04. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, బదిలీ పై వచ్చి గూడూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన, వస్రా వినయ్ కుమార్ ను కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో శనివారం రోజున కలసి, గూడూరు సర్కిల్ లో ప్రజల సమస్యలు, నిరుద్యోగ యువత పట్ల ఆసక్తి చూపాలని, ఇంకా పలు సమస్య లు పరిష్కారం కోసం కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ( ఏటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన బిక్షం, జిల్లా కార్యదర్శి గట్టి సమ్మయ్య, ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు దనుసరి లక్ష్మి ప్రసాద్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు వజ్జ జయందర్ లు మర్యాద పూర్వకంగా కలసి శాల్వా తో సన్మానించారు.

## వీణవంకలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 4( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని 26 గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులను శనివారం ఉదయం వీణవంక పోలీసులు అదుపులోకి తీసుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు.వీణవంక సమ్మక్క -సారలమ్మ జాతరలో జరిగిన ఘర్షణలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు కాగా, శనివారం సిఐడి అధికారులు విచారించనుండగా,మండలంలోని బిఆర్ ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు పోతుల నరసయ్య, మర్రి స్వామి, మాజీ ఉపసర్పంచ్ భానుచందర్, నాయకులు దాసారపు రాజేంద్రప్రసాద్, దాసారపు రాధాకృష్ణ, రెడ్డి రాజుల రవి, కర్ర కొండాల్ రెడ్డి, దాసారపు కృష్ణ చైతన్య తదితరులు ఉన్నారు.

## వీణవంక అంగట్లో ఇసుక లారీల జాతర చోద్యం చూస్తున్న అధికారులు

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 4 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం అంగట్లో ఇసుక లారీల వరసరాకతో లారీల జాతరను తలపించింది. ప్రతి శుక్రవారం అంగడి జరిగే సమయాలలో ఇసుక లారీలను నిలిపి ఉంచి, రాత్రి 9 గంటలకు నిదానంగా వెళ్లే లారీలు, శుక్రవారం రాత్రి ఏడు గంటలకు ఒకసారి, ఎనిమిది గంటలకు ఒకసారి అయిదారు లారీలు ఒకేసారి రావడంతో వ్యాపారస్తులు,కొనుగోలుదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యాపారస్తులు, కొనుగోలుదారులు మాట్లాడుతూ.. ప్రతివారం రాత్రి 9 గంటల తర్వాత వచ్చే లారీలను ఇంత తొందరగా వదిలేయవలసిన అవసరం ఏమొచ్చిందని కొనుగోలుదారులు చెక్ పోస్ట్ అధికారులు తీరుపై మండిపడుతూ.. అధికారులు ఆదమరిసి నిద్రపోతున్నారని, బస్టాండ్ ప్రాంతంలో అంగడి ప్రదేశాలలో జన రద్దీతో ట్రాఫిక్ సమస్య ఏర్పడిన పోలీసులు పట్టించుకోవడంలేదని, బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు ఒకవైపు ఎత్తు, ఒకవైపు డౌన్ ఉండడంతో అధిక లోడుతో వెళ్లే వాహనాల రాకపోకలు నియంత్రించకపోతే ఇసుక లారీలు ప్రమాదాల బారిన పడే అవకాశం పొంచి ఉందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని, వీణవంక బస్టాండ్, అంగడి ప్రదేశంలో ట్రాఫిక్ సమస్య నియంత్రించేందుకు ప్రత్యేకంగా పోలీస్ సిబ్బంది నియమించాలని, అంతేకాక అంగడి జరిగే సమయాలలో ఇసుక లారీల రాకపోకలను నియంత్రించి, వ్యాపారస్తులకు, కొనుగోలుదారులకు సహకరించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# జగిత్యాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం







**-ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా జగిత్యాల వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తోందని తెలిపారు. జిల్లాలో సుమారు 46 వేల ఎకరాల్లో, జగిత్యాల నియోజకవర్గంలో 14 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగినట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరగా, మక్కల కొనుగోలు కేంద్రాలకు అనుమతి లభించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను రూ.2400గా నిర్ణయించినప్పటికీ కొనుగోళ్లు చేపట్టడం లేదని విమర్శించారు. రైతులకు మద్దతు ధర అందేలా కేంద్రం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. మార్క్ ఫెడ్ ప్రస్తుతం భారీ ఆర్థిక నష్టాల్లో ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు వరి వంటి ఏక పంటపై ఆధారపడకుండా ఇతర పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని, టన్నుకు సుమారు రూ.23 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. అంతర్ పంటగా కోకో పిట్ సాగు కూడా చేయవచ్చని సూచించారు. దేశంలో పెరుగుతున్న ఆయిల్ దిగుమతులను తగ్గించేందుకు రైతులు ఆయిల్ పామ్ సాగుపై మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఆపదలో ఫోన్ మోగితే... అండగా చింత సుదీర్

**-60 సార్లు రక్తదానం చేసి... వేల మందికి ప్రాణాధారంగా నిలిచిన సేవా ప్రస్థానం**

జగిత్యాల, ఏప్రిల్ 04, (తెలంగాణ పత్రిక ):







రక్తం కోసం ఒక కాల్ చేస్తే సమాధానం చింత సుదీర్ అనే పేరు వినిపించే స్థాయికి చేరుకున్నారు ఆయన. ప్రాణాల కోసం పోరాటం సాగుతున్న క్షణాల్లో వెనుక నిలిచే వ్యక్తిగా స్థానికుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. సమాజ సేవను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్న చింత సుదీర్, రక్తదానం, అత్యవసర సేవలు, అన్నదానం వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 20,000 మందికి రక్తసహాయం అందేలా సమన్వయం చేయడంతో పాటు, స్వయంగా 60 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక ఫోన్ కాల్‌కే స్పందిస్తూ తక్షణమే రక్తాన్ని సమీకరించడం ఆయన ప్రత్యేకత. రాత్రి, పగలు తేడా లేకుండా అవసరమైన వారికి సహాయం అందిస్తూ అనేక కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారు. వర్గ, మత భేదాలు లేకుండా సేవలు అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. కరోనా మహమ్మారి సమయంలో 113 రోజుల పాటు తన ఆటోను అంబులెన్స్‌గా మార్చి ఉచిత సేవలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలిస్తూ అనేక ప్రాణాలను కాపాడారు. లాక్‌డౌన్ సమయంలో ఉపాధి కోల్పోయిన పేదలకు ప్రతిరోజూ 100 నుంచి 150 మందికి అన్నదానం నిర్వహించారు. అవసరమైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిస్తూ సహాయక చర్యలు చేపట్టారు. ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పలు సంస్థలు జాతీయ సేవ రత్న, నంది అవార్డు, మహా మయూర పురస్కారాలతో సత్కరించాయి. అయినప్పటికీ, అవార్డుల కంటే సేవే తనకు ముఖ్యమని, అవసరమైన వారికి సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని చింత సుదీర్ తెలిపారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే వ్యక్తిగా నిలుస్తున్న ఆయన సేవలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. సేవా భావం ఉంటే సాధారణ వ్యక్తి కూడా సమాజంలో పెద్ద మార్పు తీసుకురాగలడని ఆయన కార్యాచరణ ద్వారా నిరూపిస్తున్నారు.

# పారాక్వాట్ వద్దు - నానో యూరియా ముద్దు

**-ఏరువాక సాగుబడిలో మండల వ్యవసాయ అధికారి పి హరి ప్రసాద్ బాబు పిలుపు**

పరకాల గీసుకొండ ఏప్రిల్ 4 తెలంగాణ పత్రిక





గీసుగొండ మండలంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏరువాక సాగుబడి కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య వీరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ఏప్రిల్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వం పారాక్వాట్ కలుపు మందును 60 రోజులపాటు నిషేదించిందని కాబట్టి రైతులెవరు దాన్ని వాడోద్దు అన్నారు.అత్యంత విషపూరితమైన పారాక్వాట్ కలుపు మందు వాడకం వల్ల మానవ ఊపిరితిత్తులు కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొద్ది మోతాదులో మానవ శరీరంలోకి చేరినా అది ప్రాణాంతకమవుతుందని, తక్కువ ధరకే అందుబాటులో ఉండడం వల్ల ఇటీవల కాలంలో ఈ మందు తాగిన వారి మరణాలు ఎక్కువయ్యాయని అన్నారు. పైగా ఇది భూమిలోకి చేరి మొక్కలకు మేలుచేసే సూక్ష్మజీవులను చంపివేయడమే కాక భూగర్భ జలాలను కూడా కలుషితం చేస్తుందన్నారు. అదే సమయంలో గుళికల రూపంలో అందుబాటులో ఉన్న యూరియా 45 కిలోల బస్తాకు బదులు ఒక ఎకరాకు సరిపోయే నానో యూరియా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను విరివిగా వాడాలని సూచించారు. 500 మి.లీ. నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాకు సమానమని, ఇది రవాణా ఖర్చులను తగ్గించడమే కాకుండా, ఆకుల ద్వారా నేరుగా మొక్కకు అంది అధిక దిగుబడిని ఇస్తుందని వివరించారు. ఇది పర్యావరణ హితమైనదని, భూగర్భ జలాలను కలుషితం చేయదని పేర్కొన్నారు. రైతులు ఈ వేసవిలో భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులను సరైన మోతాదులో సరైన సమయంలో వాడి పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని, పి ఎస్ బి సుడోమోనాస్, ట్రైకోడెర్మా లాంటి జీవసంబంధమైన ఎరువులు, శిలింద్ర నాశనులు వాడి నేల ఆరోగ్యం కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నిశాంత్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై స్పందించారు. చెరువులు, కాలువల ద్వారా నీటిపారుదల విషయంలో రైతులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటిని వెంటనే పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వనాధపురం క్లస్టర్ ఏఈఓ రజిని ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.పి. హరి ప్రసాద్ బాబు మండల వ్యవసాయ అధికారి గీసుగొండ.

## నూకపల్లి అర్బన్ కాలనీకి బస్సు సౌకర్యం కోసం రవాణా శాఖ మంత్రికి వినతి

**-రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి లేఖ రాసిన హనుమాండ్ల జయశ్రీ**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 4

జగిత్యాల పట్టణ అర్బన్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మాజీ కౌన్సిలర్ హనుమాన్ల జయశ్రీ విజ్ఞప్తి చేశారు. కాలనీ నుండి ప్రతి ఒక్కరూ వివిధ పనుల నిమిత్తం జగిత్యాలకు వచ్చి వెళ్లడం మూలాన రవాణా భారం ఎక్కువగా అవుతుంది అని కాలనీ వాసుల తరపున విజ్ఞప్తి చేశారు.రాను పోను ఖర్చులు దాదాపు 5000 నుండి 6000 రూపాయలు అవుతున్నందువల్ల ఇల్లు పొందిన లబ్ధిదారులు తిరిగి జగిత్యాలలోనే కిరాయి ఉండడానికి మొగ్గు చూపుతున్నారు.ఈ కారణంగా చాలా మంది పిల్లలను స్కూళ్లకు పంపలేక ఇంటి వద్దనే ఉంచుతున్నారు. ఇట్టి విషయం చాలా సార్లు ప్రజావాణిలో కలెక్టర్ కి, డిపో మేనేజర్ కి విన్నవించడం జరిగింది అని, కావున ఇప్పటికైనా అర్బన్ కాలనీకి బస్సు సౌకర్యం జగిత్యాల వరకు కల్పించి రోజు రెండు నుండి మూడు ట్రిప్పులు నడిపించగలరు అని ఈ సందర్భంగా కాలనీవాసుల తరఫున జయశ్రీ విన్నవించారు.



# అర్బన్ కాలని అంగన్వాడి కేంద్రంకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 04):

దమ్మపేట పంచాయితీ పరిధిలో గల అర్బన్ కాలనిలో ఇటీవల ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ గా నిర్మించిన అధునాతన అంగన్వాడీ కేంద్రంకు 11 మందితో కూడిన ప్రత్యేక కమిటీ సభ్యులుగా చైర్ పర్సన్ సర్పంచ్ పి. రమాదేవి, వార్డు సభ్యుడు రూపా రాంబాబు, ఆశా కార్యకర్త ఎన్. రమణ, గర్భిణి పి. రష్మి, బాలింత సి.హెచ్ కనకదుర్గ, పిల్ల తల్లులు టి.రాజ్యలక్ష్మి, పి.భారతి, ఉపాధ్యాయురాలు ఎం.డి. తస్లీమా, వి.ఓ.లు సి.హెచ్ నాగమణి, వై.బిందు, అంగన్వాడి టీచర్ ఎం.డి గౌస్య లను శనివారం నియమించారు. ఈ ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీల నిర్వహణ, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ, ఆహారా తనిఖీ, శుభ్రత, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరు, ప్రతి నెలా సమావేశం ఏర్పాటు, అంగన్వాడీ కేంద్రం పనితీరు, మందు బిళ్ళల పంపిణి, ఆరోగ్య పరీక్షలు నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము అని కమిటీ సభ్యులు అందరు సహకరించాలి అని, పోషకాహారం గర్భిణుల ఆరోగ్యానికి, శిశువు ఎదుగుదలకు ఎంతో అవసరం అని, కేంద్రం కు కావల్సిన సదుపాయాలు ఏమి కావాలన్నా సమకూర్చుతాము అని సర్పంచ్ తెలియజేశారు. ప్రభుత్వం తరపున ఇచ్చే పోషకాహారంని లబ్దిదారులకు సర్పంచ్ రమాదేవి, వార్డు సభ్యులు రూపా రాంబాబు కలిసి పంపిణి చేశారు. పిల్లల బరువును నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, శంకరవర అయ్యప్ప, అప్పారావు, ఎం.డి బాబ్ జానీ, పగడాల గోపి, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు టీచర్ సి.హెచ్ సుమతి, హెల్పెర్లు సి.హెచ్ విజయ, కే.ఆదేమ్మ, చిన్నారులు,



బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి తహసీల్దార్ జారీ చేసిన సర్టిఫికేట్‌పై వివాదం

-కలెక్టర్‌కు సర్పంచ్ ఫిర్యాదు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో దేవాలయ ఆస్తి విషయంలో వివాదం నెలకొంది. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం సమర్పిస్తూ, తహసీల్దార్ జారీ చేసిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరారు.సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం, పాత నీలోజిపల్లి గ్రామం మిడ్ మానేర్ ప్రాజెక్ట్ కింద మునిగిపోవడంతో, గ్రామస్తులను నర్సింగాపూర్ రెవెన్యూ పరిధిలోని పునరావాస (ఆర్ అండ్ ఆర్) కాలనీలో పునరావాసం కల్పించారు. అక్కడ గ్రామస్తులు కలిసి పాత గ్రామ దేవాలయ నిధులు మరియు గ్రామపంచాయతీ నిధులతో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం ఈ-పంచాయత్ రికార్డుల్లో అసెస్మెంట్ నంబర్ 312 (2019) కింద గ్రామపంచాయతీ ఆస్తిగా నమోదైందని పేర్కొన్నారు.అయితే, మాజీ సర్పంచ్ కుసా రవీందర్ తప్పుడు సమాచారం ఇచ్చి దేవాలయాన్ని వ్యక్తిగత నిర్మాణంగా చూపించారని ఆరోపించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సరైన స్థల పరిశీలన లేకుండా నివేదిక సమర్పించగా, దాని ఆధారంగా తహసీల్దార్ 31-03-2026 తేదీతో సర్టిఫికేట్ నంబర్ బి/234/2026 జారీ చేసినట్లు తెలిపారు.ఈ చర్యలో సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘన, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ఉల్లంఘన, అధికార దుర్వినియోగం జరిగాయని సర్పంచ్ ఆరోపించారు. ఈ సర్టిఫికేట్ వల్ల గ్రామ ఆస్తిపై తప్పుడు వ్యక్తిగత హక్కులు సృష్టించబడుతున్నాయని, గ్రామంలో శాంతి భంగం కలుగుతోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ జిల్లా కలెక్టర్‌ను కోరుతూ, సంబంధిత సర్టిఫికేట్‌ను రద్దు చేయడం, తహసీల్దార్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్‌పై విచారణ జరిపించడం, బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం, దేవాలయాన్ని గ్రామపంచాయతీ ఆస్తిగా ప్రకటించడం మరియు స్థితి యథాతథంగా కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# లేక్ సిటీ కొనుగోలుదారులకు ఇన్‌కార్ భరోసా

-నిర్మాణ వేగం పెంచేందుకు జాయింట్ కమిటీ

పఠాన్చేరు నియోజకవర్గం ఏప్రిల్ 04 తెలంగాణ పత్రిక

లేక్ సిటీ ప్రాజెక్టు కొనుగోలుదారుల పట్ల తమ నిబద్ధతను చాటుకుంటూ ఇన్‌కార్ సంస్థ కస్టమర్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించింది. ప్రాజెక్టు పూర్తి పై స్పష్టత ఇవ్వడంతో పాటు కొనుగోలుదారుల ఆందోళనలను పరిష్కరించడం ఈ భేటీ ప్రధాన ఉద్దేశ్యంగా సాగింది. నిర్మాణంలో జరిగిన ఆలస్యాన్ని సంస్థ అంగీకరించినప్పటికీ, లేక్ సిటీ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ఎలాంటి వెనుకడుగు ఉండదని స్పష్టం చేసింది. అవసరమైన పెట్టుబడులు, సాంకేతిక బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వెల్లడించింది. ఇప్పటికే టవర్--ఏ, టవర్--బి నిర్మాణ పనులు పూర్తయ్యాయని, టవర్--ఏ త్వరలో హ్యాండోవర్‌కు సిద్ధమవుతుందని సంస్థ పేర్కొంది. కస్టమర్ల నుండి సేకరించిన నిధులన్నీ ఇదే ప్రాజెక్టులో వినియోగించామని, ఎటువంటి మళ్లింపు జరగలేదని స్పష్టం చేసింది. కమ్యూనికేషన్ లోపాలను నివారించేందుకు కస్టమర్లు--బిల్డర్‌లతో కూడిన జాయింట్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్‌కార్ ప్రకటించింది. ఈ కమిటీ ద్వారా ప్రాజెక్టు పురోగతిపై రెగ్యులర్ అప్‌డేట్స్, స్వతంత్ర క్వాలిటీ ఆడిట్లు, నిర్మాణ మైలురాళ్ల వివరాలు అందించనున్నట్లు తెలిపింది. ప్రాజెక్టు ఆలస్యానికి కరోనా ప్రభావం, నిబంధనల



మార్పులు, మార్కెట్ పరిస్థితులు, ప్రతికూల ప్రచారం వంటి అంశాలు కారణమయ్యాయని సంస్థ వివరించింది. ఈ పరిస్థితులు నిధుల సమీకరణపై ప్రభావం చూపినప్పటికీ, ప్రాజెక్టు పూర్తి లక్ష్యం మారలేదని పేర్కొంది. సమష్టి కృషితో ముందుకు సాగితే నిర్మాణాన్ని వేగవంతం చేయవచ్చని, కొత్త కమిటీ ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సంస్థ సూచించింది. లేక్ సిటీ కేవలం ప్రాజెక్టు మాత్రమే కాకుండా, నాణ్యమైన జీవన ప్రమాణాలతో కూడిన దీర్ఘకాలిక విజన్ అని ఇన్‌కార్ పునరుద్ఘాటించింది. నిర్మాణంలో ఆలస్యం వల్ల కస్టమర్లకు కలిగిన ఇబ్బందులను అర్థం చేసుకుంటున్నామని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## రన్ ఫర్ జీసస్ పేరిట ప్రపంచ శాంతి, క్రైస్తవుల ఐక్యత కోరుతూ శాంతియుత ర్యాలీ ప్రదర్శన

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 4




దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలో నుండి దమ్మపేట మీదుగా మందలపల్లి సెంటర్ వరకు బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ పేరిట ప్రపంచ శాంతిని, క్రైస్తవుల ఐక్యతను కోరుతూ శాంతియుత ర్యాలీ పెద్ద ఎత్తున దమ్మపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పాస్టర్లు,సంఘ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని, వారి గళాన్ని వినిపిస్తూ, ఐక్యతను చాటుతూ, ప్రపంచ శాంతి కోసం నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ శాంతియుత ర్యాలీలో అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని భోజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతితో ర్యాలీలో సంఘీభావం తెలిపి, క్రైస్తవులందరూ ఐక్యత కలిగి రన్ ఫర్ జీసస్, గాడ్ వే వంటి కార్యక్రమాలు, ప్రపంచ శాంతిని, క్రైస్తవుల ఐక్యతను తెలియజేసే మంచి కార్యక్రమాలని కొనియాడారు. ఐక్యతను, శాంతియుతను పెంపొందించే కార్యక్రమంలో నన్ను బాగస్వామ్యం చేసినందుకు పాస్టర్స్ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ వారు మాట్లాడుతూ క్రైస్తవ హక్కులను, భావ ప్రకటన స్వేచ్చను, సువార్త, మతపరమైన స్వేచ్చను హరిస్తున్న వారి దుశ్చర్యలను తీవ్రంగా ఖండించడం జరిగింది. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని హితవు పలికారు. భారతీయులందరూ ఒక్కటే అని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని కొనియాడారు. ఇలాంటి భారతదేశంలో ప్రస్తుతం జరుగుతున్న క్రైస్తవ సమాజంపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వాలు, అధికారులు, నాయకులు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. శాంతియుత ర్యాలీలో భాగంగా మందలపల్లి సెంటర్లో బహుజన వాదుల ఐక్యతను కోరుకుంటూ కమిటీ సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఐక్యతకు, సంకేతంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బహుజన దమ్మపేట మండల పాస్టర్ కమిటీ అధ్యక్షులు సెభాష్టియన్, సెక్రెటరీ క్రాంతి కుమార్, ఆదివాసి పాస్టర్స్ జాతీయ అధ్యక్షులు కుర్సం నిరీక్షణరావు, కమిటీ పెద్దలు ఎలికే ఏసు పాదం, దైవప్రసాద్, రవిబాబు ,రమేష్ జాషువా, శ్యాం బాబు, తిమోతి, రాజేంద్రప్రసాద్, ఇశ్రాయేలు, రమణ, రాంబాబు, స్వామి, షాలేం సేవకులు, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, పానుగంటి లక్ష్మణ్, దిశా కమిటీ సభ్యురాలు ఏసుమని, దమ్మపేట మండల పాస్టర్లు, సంఘ సభ్యులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి ఎమ్మార్వో, ఆర్ఐలపై జాయింట్ కలెక్టర్‌కు నీలోజిపల్లి గ్రామస్తులు ఫిర్యాదు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలోని రామాలయ భూమి విషయంలో అక్రమాలకు పాల్పడ్డారంటూ బోయిన్‌పల్లి ఎమ్మార్వో , ఆర్ఐలపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున, జాయింట్ కలెక్టర్ కలిసి గ్రామ నాయకులు, ప్రజలు కలిసి ఫిర్యాదు చేశారు.గ్రామానికి చెందిన పురాతన రామాలయాన్ని ఒక వ్యక్తికి చెందినదిగా పేర్కొంటూ ఎమ్మార్వో ఆర్డర్ కాపీ ఇవ్వడంపై గ్రామ ప్రజల్లో తీవ్ర కలకలం రేగింది.తక్షణమే సదరు ఆర్డర్ కాపీని రద్దు చేయాలని, బాధ్యులైన ఎమ్మార్వో మరియు ఆర్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ (టిఆర్ఎస్) జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, ఉప సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ ఈ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమకు తక్షణమే న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

## వరి పంట పొలాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

-రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మాడుగులపల్లి నల్గొండ//ఏప్రిల్ 4:(తెలంగాణ పత్రిక)

ఈరోజు మాడుగులపల్లి మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయాదికారి పి.శ్రవణ్ కుమార్ మాడుగులపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పంట పొలాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి కోతలు ప్రారంభమైనవి కావున రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేసారు. ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను వరి-ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్ కి రూ 2389/- గాను,సాధారణ రకానికి రూ 2369/- గాను కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని ఆయన తెలియచేసారు. అంతే కాక తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సహకంగా క్వింటాల్ కి రూ 500/- లు బోనస్ ప్రకటించడం జరిగిందని ఆయన తెలియచేసారు. కావున రైతులందరు కూడా కనీస మద్దతు ధరను పొందాలంటే తప్పనిసరిగా నాణ్యత ప్రమాణలను పాటించాలని తేమ శాతం 17% ఉండే విధంగా, వడ్లలో తాలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.శివరాం కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న యుఫ్ టీవి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 4 ( తెలంగాణ పత్రిక).

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వాముల బ్రహ్మోత్సవాలలో చంద్రరథోత్సవంలోశ్రీరాముడు కదలాడిన పావన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంటలో శ్రీ సీతారామచంద్రస్వాముల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా, శనివారం యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్ద చంద్రరథోత్సవం అత్యంత వైభవంగా జరగగా, స్వామివారి చంద్రరథంపై విహరిస్తున్న దివ్యమంగళ స్వరూపాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ బ్రాహ్మణ ఆశీర్వాదం అందజేస్తూ, దేవాలయ జ్ఞాపకం అందజేస్తూ, శాలువా కప్పి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# డివిజన్ కేంద్రం వేములవాడలో ఈ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలి

**-మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజల శ్రీధర్ డిమాండ్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మరియు డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయినప్పటికీ ఇప్పటికీ ఈ ప్రాంత వాసులకు అనగా చందుర్తి, రుద్రంగి, వేములవాడ, వేములవాడ రూరల్,అలాగే బోయిన్పల్లి మండలం ప్రాంత వాసులకు వేములవాడ కేంద్రంగా ఈ సేవ కేంద్రం లేకపోవడం వల్ల ఇక్కడున్న ప్రాంత ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ, ప్రైవేటు మీసేవ కేంద్రాల నిర్వాహకులు మీసేవ చార్జీలు నియంత్రణ లేకపోవడం వల్ల ఇష్టానుసారంగా వినియోగదారుల మీద అడ్డగోలు వసూలు చేస్తూ భారం మోపుతున్నారు. ప్రతి ఆన్లైన్ పనికి సుదూర ప్రాంతమైన సిరిసిల్లకు పోవలసిన పరిస్థితి ఈ ప్రాంత వాసులకు ఏర్పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితులలో అనేక సేవలు ఆన్లైన్ ద్వారానే కొనసాగుతున్న సందర్భంలో యుద్ధ ప్రాతిపదికన వేములవాడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని రత్నంపేట వేదికగా పత్రిక ముఖంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికార యంత్రాంగానికి సిపిఎం పార్టీ పక్షాన మరియు ఈ ప్రాంత వాసుల పక్షాన ఈ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, మరియు గ్రామస్తులు గడ్డి శ్రీకాంత్,రామంచ ప్రభాకర్, మార రమేష్, పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో శ్రీ సాయి టెక్నో స్కూల్ ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**-ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మున్సిపల్ వైస్ చైర్మన్**



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 4:(తెలంగాణ పత్రిక)

మిర్యాలగూడ పట్టణం శ్రీ సాయి టెక్నో స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష-నవీన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు విద్యార్థులకు సర్టిఫికెట్లు షీల్డులు, బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను అభినందించి, నేటి బాలలు రేపటి పౌరులు అని అన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ కందాల శ్రీనివాసాచారి, డైరెక్టర్ శైలజ ను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, సత్యవతి, వరలక్ష్మి, విజయలక్ష్మి, సౌమ్య, మాధవి, అనూష, లావణ్య, విజయలక్ష్మి, నేహా నాయుడు, యామిని, మంగ, రఫీ, రవి, కలీం, లోకాచారి, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# తలకు... శిరస్త్రాణ రక్షణ ఏది



ముధోల్:04ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

పోలీసులు వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను కల్పిస్తున్నారు.కానీ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు గాల్లోకి వదిలేస్తున్నారు. శనివారం ముధోల్ మండల కేంద్రంలో ఓ ద్విచక్ర వాహనదారుడు తలకు... శిరస్త్రాణ రక్షణగా ధరించకుండా వాహనాన్ని నడుపుతూ పక్కన ఉన్న మహిళ కు శిరస్త్రాణ ధరించిన ఫోటో తెలంగాణ పత్రిక కెమెరాకు చిక్కింది. దీంతో రోడ్డు ప్రమాదాలపై పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టిన వాహనదారులు పట్టింపు లేనట్టు కనిపిస్తుంది.

# క్రిస్టియన్ వెల్ఫేర్, తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ఏర్పాటు

**-రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 4:(తెలంగాణ పత్రిక)

మిర్యాలగూడ పట్టణంలో శనివారం రోజు మిర్యాలగూడ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మరియు వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, లు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొంటున్న క్రైస్తవ సోదర సోదరీమణులకు, యువతకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, మరియు త్యాగనిరతి మనందరికీ ఆదర్శం. ఆయన





బోధనలు కేవలం ఒక మతానికి పరిమితం కావు అవి మానవజాతి అంతటికీ మార్గదర్శకాలు సమాజంలో శాంతిని నెలకొల్పడం, పేదలకు సహాయం చేయడం, మరియు పొరుగువారిని ప్రేమించడం అనేవి క్రీస్తు మార్గంలో ముఖ్యమైన అంశాలు ఈ రోజు మనం నిర్వహిస్తున్న ఈ 'రన్ ఫర్ జీసస్' కేవలం ఒక పరుగు మాత్రమే కాదు, ఇది మన ఐక్యతకు నిదర్శనం. యువత శారీరక దృఢత్వంతో పాటు ఆధ్యాత్మికంగా కూడా బలపడాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. క్రైస్తవ మిషనరీలు విద్య మరియు వైద్య రంగాల్లో సమాజానికి చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. మన నియోజకవర్గంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, ప్రభుత్వం తరపున క్రైస్తవ సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజారోగ్యానికి సరైన డ్రైనేజీ నిర్వహణ కీలకం - సర్పంచ్

**-12వ వార్డు సభ్యురాలు సరితతో కలిసి పారిశుధ్య పనుల పర్యవేక్షణ**

తెలంగాణ పత్రిక దమ్మపేట, ఏప్రిల్ 04

దమ్మపేట ప్రధాన రహదారి వెంబడి గల డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను శనివారం జయలక్ష్మి దియేటర్ నుండి తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది పనితీరును పర్యవేక్షించిన సర్పంచ్ పగడాల రమాదేవి, వార్డు సభ్యురాలు దాసరోజు సరిత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలను శుభ్రం చేసి, దోమల నివారణ చర్యలు చేపట్టె ఉద్దేశ్యంతో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నాము అని, ప్రజలు సహకరించి మురుగు నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా, చెత్త పెరగకుండా





పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అని అన్నారు. తదనంతరం వీధి వీధిన తిరిగి ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పలువురు తమ పరిసరాల సమస్యలను పాలక వర్గ సభ్యులకు తెలియజేశారు. మురుగు కాల్వలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంచినీళ్ళ బాటిల్స్ ని, డ్రింక్స్ ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, దాసరోజు రామారావు, చిలకా శ్రీను, శంకరవర అయ్యప్ప, ఉల్వల రాంబాబు, పగడాల గోపి తదితరులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి







**-జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలు తదితరాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి" అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు . భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మొదటగా అనంతోగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, గ్రామంలో మంజూరైన 19 ఇళ్లలో ప్రస్తుతం 3 ఇళ్లు రూఫ్ స్థాయికి చేరుకున్నట్లు అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారు గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పనుల నాణ్యత, వినియోగిస్తున్న సామాగ్రి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి నాణ్యమైన గృహాన్ని అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని, బయాలజీ వంటి విషయాల్లో డయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యుత్ సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసిన నేపథ్యంలో, ఇన్వర్టర్ ఏర్పాటు ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లపల్లి గ్రామంలో రైతు మద్దెల వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన కలెక్టర్, సాగు విధానం, దిగుబడి, ఆదాయం వంటి అంశాలపై రైతుతో చర్చించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. మండలంలో 400 ఎకరాల లక్ష్యానికి గాను 290 ఎకరాల్లో సాగు పూర్తయిందని అధికారులు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలు, ల్యాబ్, మందుల గది తదితరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన అన్ని మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, వాటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించి, అత్యవసర సేవలపై వివరాలు సేకరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా "క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని త్రాగునీటి పరిస్థితిపై విచారించిన కలెక్టర్, మిషన్ భగీరథ ద్వారా సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, ఎండాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాటర్ ట్యాంకుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, లేకపోతే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కూడా సమీక్షించారు. మొబైల్ సిగ్నల్ సమస్యలపై విచారించగా కొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వ్యవసాయ రంగంపై సమీక్షలో భాగంగా మండలంలో సాగు అవుతున్న పంటల వివరాలు తెలుసుకున్నారు. నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, బోర్ల ద్వారా సాగునీటి అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, ప్రతి మహిళను సంఘాల్లో సభ్యురాలిగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనుల పురోగతిని కూడా సమీక్షించారు. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు మెనూ పాటించకపోవడంతో పాటు ఆహార నాణ్యత లోపాలు తమ పరిశీలనలో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, అన్ని పాఠశాలలను నిరంతర తనిఖీలు చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల నీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శాంతారావును హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట,04ఏప్రిల్

సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా హౌసింగ్ అధికారులతో కలిసి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది పరిశీలించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో త్రాగునీటి వసతి, డ్రైనేజీ, విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక సౌకర్యాల కోసం జిల్లా కలెక్టర్ గారితో ప్రత్యేక నిధులు మంజూరు చేయించి పనులు చేపిస్తున్నట్లు తెలిపారు. పనులు విధంగా జరుగుతున్నాయని పరిశీలించడానికి ఇక్కడికి వచ్చానని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలలో ఇది ఒకటి అని మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావొద్దు అనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సదుపాయాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ లను అందుబాటులోకి తేవాలని ప్రతి లబ్ధిదారుని పేరు మీద విద్యుత్ మీటర్ తీసుకోవడంతోపాటు మంచినీటి సదుపాయం, నివాసానికి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలీ,



సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి,జిల్లా వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,కొనతం రాజేష్ రెడ్డి, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్, కెటి అన్నారం సర్పంచ్ శరభచారి, జాటోత్ తండా సర్పంచ్ జాటోత్ నగేష్, డీసీసీ కార్యదర్శి అక్కినపల్లి జానయ్య, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి దివ్య, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు వెంకన్న, నారాయణ ప్రవీణ్ రెడ్డి, హౌసింగ్ పిడి, డీఈ, ఎఈ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదు

-ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ (FIR) నమోదుజిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్

తెలంగాణ పత్రిక ,సూర్యాపేట 4ఏప్రిల్

సూర్యాపేట జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ తెలియజేయునది ఏమనగా, బాధితులకు సౌలభ్యం కల్పించే విధంగా తెలంగాణ పోలీస్ "ఇంటి వద్ద ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నది. ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు మరియు బలహీన పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత, పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, బాల్య వివాహ నిరోధక చట్టాల వంటి సంభందహిత నేరాల్లో బాదితులు పోలీసు స్టేషన్ కు రాలేని పరిస్థితులలో ఫోన్ ద్వారా సమాచారం అంధించిన యెడల వెంటనే, పోలీసు వారు వారి నివాసం లేదా తమకు అనుకూలమైన ప్రదేశమునకు వెళ్ళి ఫిర్యాదు స్వీకరిస్తారు, ఫిర్యాదుదారు ఫిర్యాదు రాయలేని పరిస్థితులలో పోలీసు వారే బాధితుని వాంగ్మూలం వారి భాషలోనే నమోదు చేసి చదివి వినిపించి వారి సంతకం తీసుకొని అక్కడినుండే ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసి, అక్కడే ఫిర్యాదుదారునికి ఎఫ్ఐఆర్ (FIR) ప్రతిని అందజేయబడుతుంది. ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగ వెళతారు. అవసరమైతే ఇంటర్‌ప్రెటర్ లేదా ప్రత్యేక ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం తీసుకుంటారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే చేపడతారు. ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు



ఆలస్యం తగ్గుతుంది. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే భారం తగ్గుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరడమైనది. సూర్యాపేట జిల్లా పోలీస్ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నది.

# అమరవీరుల రక్తాన్ని మరిచిన ప్రభుత్వాలు. మళ్లీ పోరాటానికి సిద్ధమవుతున్న ప్రజలు

-భూమి కోసం. భుక్తి కోసం ప్రాణాలు అర్పించిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా శేరిలింగంపల్లిలో ఆగ్రహ జ్వాలలు ఎగిసిపడ్డాయి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీ లోని బీరప్ప గుడి ఆవరణలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం. నివాళుల సభ కంటే ప్రభుత్వాలపై తిరుగుబాటు స్వరంగా మారింది. అమరవీరుల త్యాగాలతో వచ్చిన హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలే.నేడు ప్రజలపై అన్యాయాలకు కర్తలుగా మారాయి అంటూ ఘాటుగా విమర్శించారు. ఒకప్పుడు రజాకార్లకు ఎదురు నిలిచిన తెలంగాణ. నేడు అధికార దౌర్జన్యాలకు బలవుతోంది. భూముల కోసం పోరాడిన కొమురయ్య ఆశయాలను నేటి పాలకులు పూర్తిగా తుంగలో తొక్కుతున్నారు, అంటూ మండిపడ్డారు. భూకబ్జాలు, అవినీతి, పేదల హక్కుల దోపిడీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేస్తూ.ఇదే పరిస్థితి కొనసాగితే. కొమురయ్య చూపిన దారిలో మళ్లీ పోరాటం తప్పదు, అంటూ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అమరవీరుల త్యాగాలను మరిచిన ప్రభుత్వాలకు ప్రజలే బుద్ధి చెబుతారు, అంటూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, కమిటీ సభ్యులు, కులబంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సూర్ణ శ్రీశైలం, ఒగ్గు స్వామి, రాజలింగం, సిద్ధు, ఉపేందర్ కుమార్, ఎల్లేష్, గట్టయ్య, వెంకటయ్య, సిద్దిరాజు, ఆంజనేయులు, నర్సింహా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# మండల ప్రజలు మన ఇసుక వాహనంపై అవగాహన కలిగి ఉండాలి

-అందుబాటులోకి ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ వ్యవస్థ తహసిల్దార్ మారుతిరెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట తాహసిల్దార్ మారుతి రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తెలంగాణ మన ఇసుక వాహనం" పథకం ద్వారా ఇసుక సరఫరాను పారదర్శకంగా, సులభంగా తక్కువ ధరలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ విధానంలో, ప్రజలు మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడింది దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుంది. ఈ పథకం ముఖ్యాంశాలు ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఇసుక బుకింగ్ ప్రభుత్వ నిర్ధారిత ధరల ప్రకారం సరఫరా నమోదు చేసిన వాహనాల ద్వారా ఇంటి వద్దకు సరఫరా అక్రమ ఇసుక రవాణా నియంత్రణ ప్రజలు ఇసుక బుకింగ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలి మండల ప్రజలు అధికారిక వెబ్‌సైట్ ద్వారానే ఇసుకను బుక్ చేసుకోవాలని, అనధికారిక వ్యక్తులు లేదా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని కోరుతూ ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినా లేదా అక్రమ రవాణా చేసిన తమకు సమాచారం ఇవ్వాలని కోరుతూ ఈ పథకం ద్వారా




సహజ వనరుల సంరక్షణతో పాటు సమానంగా ఇసుక పంపిణీ చేయడంమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజల ప్రయోజనార్థం కోసమే జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# లక్ష్మణ్ బాబుపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు హేయం

-బీఆర్ఎస్ మహిళా నేత కొమరం ధనలక్ష్మి

మంగపేట,ఏప్రిల్04 (తెలంగాణ పత్రిక)

బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. శనివారం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. మేడారం జాతరలో జరిగిన అస్తవ్యస్త పనుల కారణంగా ఒక చిన్నారి కాలు విరిగి అంగవైకల్యం ఏర్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవీయ కోణంలో లక్ష్మణ్ బాబు పరామర్శించారని తెలిపారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, అండగా ఉంటామని హామీ ఇస్తే, దానిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. లక్ష్మణ్ బాబు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేస్తూ వారికి కొండంత అండగా నిలుస్తున్నారు. జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటనలు, పెరుగుతున్న ప్రజాదరణ చూసి కాంగ్రెస్ నాయకుల్లో వణుకు మొదలైందని ఆమె అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతుందన్న భయంతోనే, ఉనికి చాటుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. మానవత్వంతో చేసే పనులను రాజకీయం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా కొమరం ధనలక్ష్మి హెచ్చరించారు.



# హనుమకొండ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 4 ( తెలంగాణ పత్రిక).

హన్మకొండ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తండ్రి పరమపదించిన సందర్భంగా వారిని పరామర్శించడానికి హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్భాపూర్ మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు మారముల్ల కొమురయ్య, సీనియర్ నాయకులు దోమ్మటి రాజమల్లు, బూతు అధ్యక్షులు ఊకంటి సత్యనారాయణ, ఏట్టెపు మహేష్ జీడి రాజు,పల్లెవేన కుమారస్వామి, బిజెపి వార్డు మెంబర్ జీడి మోహన్, బుర్ర కుమారస్వామి పల్లెవేన అనిల్ పల్లెవెన సాగర్, కొంగల బక్కయ్య, అగ్గి భాస్కర్ ,దుబాసి దిలీప్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నందికొండ లో కాంగ్రెస్ పార్టీకి నుండి బిఆర్ఎస్ పార్టీలోకి బారి చేరికలు

-కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన, సమక్షంలో బారాస లో చేరిక




మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 4:(తెలంగాణ పత్రిక)

మిర్యాలగూడ నియోజకవర్గంలోని కొత్త నందికొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోంది..గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాటం మల్లికార్జున మరియు మధు రాథోడ్ ఆధ్వర్యంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి, సమక్షంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై, మరల అదే ప్రభుత్వం రావాలని కోరుకుంటూ ఈ కుటుంబాలు స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు..పార్టిలో చేరిన వారు రమావత్ రమేష్, రమావత్ సత్యం, రామావత్ మైగ్య, రామావత్ శివ, రామావత్ రవి, హనుమంతు, రామావత్ నాగ, రామావత్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి గ్రామ స్థాయిలో పెరుగుతున్న ఆదరణ భవిష్యత్తులో మరింత బలపడుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జేడ్పిటిసి అంగోతు హతిరాం నాయక్, దున్దిగాల అంజయ్య, ముత్యాలు, అమరావతి సైదులు, చౌగాని బిక్షం గౌడ్, కొర్ర చిన్న నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చందానగర్ డివిజన్‌లో కాట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి , ఏప్రిల్ 04,(తెలంగాణ పత్రిక)




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్‌లో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకుడు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, హరి, డివిజన్ అధ్యక్షుడు మధు, రాజన్, యెలమచల్లి ఉదయ్ కిరణ్, కార్తీక్, రషీద్, ఖాజా అయాజుద్దీన్, పార్వతి, కవిత, నాజియా, సంతోష్ యాదవ్, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు. ప్రజాసేవే తమ ధ్యేయమని, అవసరమైన చోట సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## కొలను సంతోష్ రెడ్డి ని పరామర్శించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 4 ( తెలంగాణ పత్రిక).

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , శనివారం బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ని వారి తండ్రి కొలను మధుసూదన్ రెడ్డి ఇటీవల స్వర్గస్థులైన సందర్భంగా కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, పరమపదించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , యుఫ్ టీవీ అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి , ఎమ్మెల్యేగా పోటీ చేసిన పుప్పాల రఘు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ,వీణవంక మండల బీజేపీ అధ్యక్షులు నరేష్, మాజీ మండల అధ్యక్షులు ఆదిరెడ్డి,యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10,11న హైదరాబాద్‌లో అరుణోదయ రాష్ట్ర మహాసభలు పోస్టర్ ఆవిష్కరణతో జయప్రదానికి పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం: ఏప్రిల్ 04(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్‌లో ఈ నెల 10, 11 తేదీలలో నిర్వహించనున్న అరుణోదయ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెం కోర్టు సమీపంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం (సీఎల్‌సీ) జిల్లా అధ్యక్షుడు ఎస్. ఉపేందర్ రావు, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎనగంటి చిరంజీవి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు కళాకారుల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. సమాజంలో ఏ రంగమైనా కళా రంగం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని వారు అన్నారు. ప్రజల సమస్యలను స్పష్టంగా ప్రతిబింబించి అవగాహన కల్పించే శక్తి కళారంగానికే ఉందని, ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల్లో కూడా కళకు ప్రత్యేక స్థానం ఉందని వారు వివరించారు. అలాంటి కళారంగానికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పడిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, కానూరి వెంకటేశ్వరరావు తొలి అధ్యక్షుడిగా ప్రారంభమై నేటి వరకు అనేక ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజలకు సేవ చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం పాలకుల విధానాల కారణంగా కళారంగం వెనుకబడుతోందని, దానిని నియంత్రణలోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటూ నూతన ప్రజాస్వామ్య సమాజ నిర్మాణంలో కళారంగం తన పాత్రను పోషించాలంటే హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాదిక్ పాషా, అనుదీప్‌తో పాటు అరుణోదయ జిల్లా నాయకులు ఎనగంటి లాజర్, వీరమల్ల సురేష్, జీవన్, సాగర్, డమరుకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో కన్నుల పండుగల శ్రీ సీతారాముల రథోత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం రోజున రథోత్సవం ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారాముల రథాన్ని సుందరంగా పూలతో అలంకరించి ఉదయం ఐదు గంటలకు ఆలయం నుండి స్వామివారు భాజా భజంత్రీలు మంగళ వాయిద్యాలతో బయలుదేరి సీతారాం బజార్ వీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చారు మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో శ్రీ సీతారాముల స్వామి వారిని దర్శించుకుని వారి యొక్క మొక్కులు చెల్లించుకుని వారి కోరికలను కోరుకుంటూ కట్న కానుకలు సమర్పించుకున్నారు స్థానికులతో చుట్టుపక్కల జిల్లా మండల గ్రామాల నుండి రథోత్సవం కు వచ్చిన వారికి వివిధ రూపంలో భక్తులు పులిహోర అందించి మంచి నీటి సౌకర్యం కల్పించారు ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సా గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ రథోత్సవానికి విచ్చేసిన చేసిన రాధాకృష్ణ పంతులు కుటుంబాన్ని చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04:





జిల్లాలో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ మహేందర్ జి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని, తేమ శాతం కొలిచే పరికరాలు, బరువుతూకం యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఓ పి ఎం ఎస్ ద్వారా వెంటనే నమోదు చేసి, ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, షెడ్లు, విశ్రాంతి సౌకర్యాలు కల్పించి రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని, ముందస్తు చర్యలలో భాగంగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని తార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, జిల్లా సివిల్ సప్లై అధికారి పైసల్ హుస్సేని, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04:






ములుగు జిల్లాలో మారుమూల ప్రాంతాలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో టెలికాం సేవలను మెరుగుపరచడం పై జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి విస్తరణ ఇతర పనుల తవ్వకాల సమయంలో సంబంధిత అధికారులు అండర్‌గ్రౌండ్ టెలికాం కేబుల్స్ దెబ్బతినకుండా ఉండేందుకు తప్పనిసరిగా కాల్ బిఫోర్ యు డిగ్ మొబైల్ యాప్‌ను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే 'కాల్ బిఫోర్ యు డిగ్' మొబైల్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. టి-ఫైబర్ మరియు ఇతర ప్రైవేట్ టెలికాం సంస్థలు అటవీ ప్రాంతాల్లో కేబుల్స్ వేయడానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరితగతిన పరిష్కరించాలని, టెలికాం టవర్ల ఏర్పాటులో ఎదురవుతున్న అనుమతుల సమస్యలను టవర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో ఉన్న జాప్యాన్ని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన ఇంటర్నెట్ మరియు ఫోన్ నెట్‌వర్క్ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ టెలికాం కంపెనీల ప్రొవైడర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు ఈ బి ఆర్ఎస్ పార్టీ శవ రాజకీయాలు

-మంత్రి సీతక్క చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక శవ రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ

-కొత్తగూడ, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జా సారయ్య, జాడి వెంకటేశ్వర్లు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 04. (తెలంగాణ పత్రిక)





మహబూబాబాద్ జిల్లా, ఉమ్మడి కొత్తగూడ మండలం. మంత్రి సీతక్క చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక శవ రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్. పార్టీ అని కొత్తగూడ గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జా సారయ్య, జాడి వెంకటేశ్వర్లు అన్నారు. వారు ఇరువురూ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే ములుగు ప్రాంత అభివృద్ధి శరవేగంగా పరుగులెత్తుతుంటే! అది చూసిన బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలను, కథనాలను ప్రజలలోకి తీసుకెళ్లడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కానీ సీతక్క వ్యక్తిత్వం, మనస్తత్వం ఎలాంటిది అనేది ప్రతి ములుగు బిడ్డకు తెలుసునని వ్యాఖ్యానించారు. ఇకనైనా తప్పుడు రాజకీయాలను, శవ రాజకీయాలను మరిచి ప్రజలకు ఏమి కావాలో దానిపై పోరాటం చేయండని, ప్రజలు అప్పుడే బిఆర్ఎస్ పార్టీనినమ్ముతారని హితవు పలికారు. మేడారంలో గతం లో జరిగిన బాలుడి ప్రమాదం గురించి, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా విషం చిమ్ముతున్నారని, అభివృద్ధి జరుగుతున్న ప్రాంతంలో మంత్రి సీతక్క దగ్గరుండి పంపించినట్టు, కావాలనే మీద వేసినట్లుగా, బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు ఏమాత్రం నమ్మరగాక నమ్మరని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇకనైనా వక్రబుద్ధి మార్చుకోకపోతే మీకు భవిష్యత్తులో ప్రజలే తగినశాస్తి చేస్తారని, కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జా సారయ్య, జాడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# పేదలకు అందవలసిన సన్నబియ్యం రైస్ మిల్లు పాలు







-రైస్ మిల్లులో కి అక్రమంగా రేషన్ బియ్యం

-రేషన్ డీలర్ కేంద్రంనుండి నేరుగా మిల్లుకి తరలించినట్టు గుసగుసలు

-చాలా రోజులనుండి జరుగుతున్న సమాచారం

-అధికారుల పర్యవేక్షణ లోపంతో చెలరేగుతున్న రైస్ మిల్లు యజమాని ,రేషన్ డీలర్

-అధికారులు పర్యవేక్షిస్తారని ముందస్తు నిఘా కెమెరాలలో వీడియోలు తొలగించినట్టు సమాచారం

నర్సంపేట ఏప్రిల్ 03 తెలంగాణ పత్రిక

పేదలకు అందవలసిన బియ్యం పెద్దల పాలవుతుంది పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని అక్రమార్కులు ఎలుకల్లా బుక్కేచేస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం పెద్ద ఎత్తున రైస్ మిల్లుకు తరలింపు. తిరిగి ఎఫ్సిఐ లేదా మార్కెట్ రేటుకు రైస్ మిల్లు యజమాని అమ్మకాలు. అక్రమంగా మిల్లు యజమాని ఎదేచ్ఛగా పట్టబగలే రేషన్ దందా .వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామంలో గల లక్ష్మీ సాయి రైస్ మిల్లులో పేదలకు అందవలసిన సన్నబియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి మార్కెట్ రేటు కు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నెంబర్ ప్లేట్ లేని ట్రాలీలో పట్టపగలే అక్రమ రవాణాకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు వాపోతున్నారు. గతంలో రేషన్ బియ్యం గ్రామాలలో ఉన్న పలు రకాల దుకాణ దారులు మిల్లర్లకు అమ్మేవారు నేడు నేరుగా రేషన్ దుకాణం నుండి మిల్లర్లకు తరలిస్తున్నారని వదంతులు వినిపిస్తున్నాయి.

# నర్సంపేటలో స్కానింగ్ సెంటర్ల తనిఖీ చేసిన

**-నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు**
**-డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్**

నర్సంపేట ఏప్రిల్ 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని పలు ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో జనని నర్సింగ్ హోం , కరుణ శ్రీ, వేద స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు చేసినట్లు డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ వో డా.ప్రకాష్ తెలిపారు. ఆస్పత్రి రికార్డ్స్, రిజిస్టర్స్ పరిశీలించినట్లు తెలిపారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు: డిప్యూటీ డీ.ఎం అండ్ హెచ్ ఓ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ లేకుండా వివిధ రకాల సేవలు అందిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మధ్య ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు, బృణహత్యలు చేస్తున్నట్లు పత్రికలలో ప్రచారం జరుగుతున్న సంగతినీని గుర్తు చేశారు.



తప్పనిసరిగా ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీ.సీ.పీ. ఎన్ .డీ.టీ ఆక్ట్ ప్రకారం ముందుగా పర్మిషన్ తీసుకావాలన్నారు. దానికి సంబంధించిన గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులు మాత్రమే గర్భములో ఉన్న పిండం యొక్క స్థితిని తెలుసుకొని, సమస్యలు ఉంటే సరిచేయడానికి మాత్రమే ఉపయోగించాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి భృణహత్యలు చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు,



అంగీకరించి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు శిక్షకు అర్హులన్నారు. వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖను రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఐ. ప్రకాష్, ఎం సి హెచ్ డాక్టర్ విజయ్ కుమార్, ఎస్ ఓ విజయలక్ష్మి, సి హెచ్ ఓ లీల, హెల్త్ ఎద్యుకేటర్ వసంత పాల్గొన్నారు.

# రాజిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోకి డ్యూయల్ డడెస్కల పంపిణీ

**-మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి కరకములచే ప్రారంభించారు.**
**-కె.వి.ఆర్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 200 బెంచీల పంపిణీ.**

భిక్కనూరు 04 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో శనివారం రోజున కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సౌకర్యాల పెంపు దిశగా మరో ముఖ్యమైన సేవా కార్యక్రమం చేపట్టబడింది. రాజిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నాణ్యమైన 200 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేశారు. ఈ డెస్క్ బెంచీలు విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడంతో



పాటు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభ్యాస వాతావరణాన్ని ఏర్పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, చదువుపై ఆసక్తి పెంపొందించడంలో మౌలిక వసతుల ప్రాముఖ్యత ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.




ఈ క్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి, వార్డు సభ్యులు గజ్జె వేణు, కరణ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు అరిగే నర్సింలు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ కృతజ్ఞతలను తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండించిన టిఆర్ఎస్ నేతలు

**-ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.**
**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్.**

దమ్మపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4

ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోంది. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అనీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పత్రిక ప్రకటనలో ఆరోపించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారా? ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు? బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, మీనిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటం.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర తెలంగాణ డీజీపీ ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు ఆపకపోతే, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం.

# రైతుకు శాపం ఎవరిదీ పాపం



**-విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి పేద రైతు పంట అగ్గిపాలు**

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటన నల్లబెల్లి మండలం మేడపల్లి పరిధిలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. వేసవి కాలంలో ఎండల తీవ్రత, పొలాల మీదుగా వెళ్లే విద్యుత్ తీగలు లూజ్ కలెక్షన్ ఉండడం వలన రెండు వైర్లు జాయింట్ అయి ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే. శుక్రవారం రోజు మధ్యాహ్నం సమయం మూడు గంటల ప్రాంతాన మేడపల్లి గొల్లపల్ల కు చెందిన చిన్నాల మల్లేష్ అనే రైతు రెండెకరాల మొక్కజొన్న చేను విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగలడం వల్ల నిప్పురవ్వలు రాలి, పడి మంటలు ఎగ్స్ పెడుతూ రెండేకురాల మొక్కజొన్న చేను కాళీ బూడిదయింది. రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపాడు..విద్యుత్ వాళ్ల నిర్లక్ష్యంతో ఈ అగ్ని ప్రమాదాల వల్ల రైతులు వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి పండించిన పంట, కొన్ని నిమిషాల్లోనే బూడిదవుతుంది. విద్యుత్ లైన్ లూజ్



కలెక్షన్ ఉండడం వలన తీగలు వేలాడకుండా జాగ్రత్తపడడం, ముఖ్యంగా వేసవిలో అప్రమత్తంగా ఉండడం అవసరం. ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతున్నారు. ప్రభుత్వాలు, విద్యుత్ శాఖ తక్షణమే స్పందించి పరిహారం అందించాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



నల్లబెల్లి ఏప్రిల్ 4 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నల్లబెల్లి మండలం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెడిపెల్లి సుమతి – ఐలయ్య కుమారుడు, బీఆర్ఎస్ యూత్ నాయకులు మేడిపెల్లి రాజు తమ్ముడు మేడిపల్లి లక్ష్మణ్ – బేబి వివాహం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు హాజరై వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగచారి, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, గ్రామ సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్, చెట్టుపల్లి దామోదర్, నాగేల్లి శ్రీనివాస్, పాండవుల రాంబాబు, పెద్దబోయిన రాజన్న, ముస్కె భరత్, మంద రాజన్న, వైనాల మధు, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జీవన్ రెడ్డి పై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విమర్శలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 4

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్‌పై ఉండగా పీసీసీ అధ్యక్షుడిగా వచ్చిన రేవంత్ రెడ్డి పార్టీని బలోపేతం చేశారని అన్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీ మీకు గౌరవం ఇచ్చిందని, కానీ మీరు ఏ కార్యకర్తను కూడా ఎదగనివ్వలేదని విమర్శించారు. గత 20 సంవత్సరాలుగా బీఆర్ఎస్‌ను విమర్శించిన మీరు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ప్రశంసించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మంత్రి పదవి రాకపోవడంతోనే పార్టీపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని నందయ్య కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పీసీసీ కార్యదర్శి గిరి నాగభూషణం, మార్కెట్ చైర్మన్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ద్రోహి ముఖ్యమంత్రిగా ఉండడం దురదృష్టం



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 4

తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో జెడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. వార్డు సభలు, గ్రామసభల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రెండు సంవత్సరాల్లోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నే విద్యను అభ్యసించాలి

**-గ్రామస్తులను కోరిన సర్పంచ్ మోడం శ్రీలత**

నర్సంపేట దుగ్గొండి ఏప్రిల్ 4 తెలంగాణ పత్రిక



తిమ్మంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుటకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులను మరియు పాఠశాల ఉపాధ్యాయులను కలుపుకొని గ్రామంలోని విద్యార్థుల కుటుంబాల వద్దకు వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత. మల్లేశం. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రామ్మోహన్ సార్, రాజు, ప్రకాష్, యాకయ్య సార్ వార్డు మెంబర్స్ కునూరు సతీష్ కుమార్,దండు గౌతమి, గ్రామపెద్దలు బోనగానీ ఆగయ్యా, అక్కపెల్లి అశోక్, సంజీవ రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి కిపెద్దమ్మ ఉత్సవాలఆహ్వాన పత్రిక అందజేత



కామారెడ్డి , ఏప్రిల్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని శ్రీ వన దుర్గ పెద్దమ్మ బోనాల పండుగ ఆహ్వాన పత్రిక ను శనివారం నాడు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాగారపు ఎల్లయ్య. పురుషోత్తం. అబ్రబోయిన రాజేందర్. బట్టు రాజు. గంప సంతోష్ కుమార్. సీతారాం మధు. నాగారపు రాములు. అబ్బురబోయిన రాజు. తోపాటు పలువురు ఆహ్వాన పత్రికను అందించారు.

## హిందూ ధర్మ రక్షణ కు పాటుపడాలి

-గీత యజ్ఞం ట్రస్ట్ వ్యవస్థపాకులు విశోక తీర్థ స్వామి



తెలంగాణ పత్రిక. బోధన్ ఏప్రిల్ 03

ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గీత యజ్ఞం ట్రస్ట్ వ్యవస్థపాకులు విశోక తీర్థ స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని సరస్వతి నగర్ లో నల్ల పోచమ్మ ఆలయం వద్ద హిందూ సమ్మేళనం, లలిత సహస్రనామ సామూహిక పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశోక తీర్థ స్వామి విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. భగవద్గీత విశిష్టత గురించి వివరించారు. ధర్మ రక్షణ కు కట్టుబడాలన్నారు. ధర్మానికి హాని కలిగినప్పుడు ఎదురు నిలబడి ప్రశ్నించి పోరాడాలన్నారు. హిందువులు అధిక సంతానం కలగాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ దేశానికి చేసిన సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందుగా వందేమాతరం గీతాలాపన చేసి కార్యక్రమం ప్రారంభించారు.

## అభివృద్ధి కార్యక్రమా లు ప్రారంభం

-ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి, ఏప్రిల్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరై నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం, ఆరోగ్య ఉప కేంద్రం ( హెల్త్ సబ్ సెంటర్ ) ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో, కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పోచారం రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలి. ప్రభుత్వ మద్దతు ధర ఏగ్రేడ్ క్వింటాలుకు రూ 2389/- బిగ్రేడ్ క్వింటాలుకు రూ 2369/- అనంతరం కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపాన్ని మరియు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం ( హెల్త్ సబ్ సెంటర్ ) ను ప్రారంభించిన పోచారం ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి పోతంగల్, కోటగిరి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లలో ఉద్రికత్



తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 4

ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నేడు సైతం ఎన్నిక వాయిదా పడడంతో కావాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఎన్నిక వాయిదా పడే విధంగా చేశారంటూ BRS, BJP కార్యకర్తలు ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించగా వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో కార్యాలయం ఆవరణలో చాలా ఉద్రిక్తత నెలకొంది.

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని తొలగించి పట్టణ అభివృద్ధికి సహకరించిన పద్మశాలి సంఘం

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 4:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో స్వచ్ఛందంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని తొలగిస్తున్న పట్టణ పద్మశాలి సంఘం మరియు విగ్రహ కమిటీ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి సహకరించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపాలిటీ చైర్మన్ సుధా-బాలు, మున్సిపాలిటీ కమిషనర్, మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి సహకరించాలని ప్రజా సంఘాలకు కుల సంఘాలకు మీడియా పత్రిక సమావేశంలో తెలియచేయగా మిర్యాలగూడ సాగర్ రోడ్ లో గల జాతీయ నాయకులు మరియు బడుగు బలహీన వర్గాల కోసం వారి జీవితాన్ని త్యాగం చేసిన నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీ దశ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడుగా జాతీయ నాయకుడి కాంస్య విగ్రహం సాగర్ రోడ్ లో ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా పట్టణ పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విగ్రహాన్ని స్వచ్ఛందంగా తొలగించుటకు ఈరోజు నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ, పట్టణ పద్మశాలి కార్యవర్గం, మరియు విగ్రహ కమిటీ వారు



జాతీయ నాయకులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని అధికారుల విజ్ఞప్తి ప్రకారం స్వచ్ఛందంగా తొలగించటానికి ఏకగ్రీవంగా అంగీకరించినాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. మిరియాల కృష్ణయ్య, రాపోలు వెంకటేశ్వర్లు, క్యామ వెంకటేశం, జల్లా రాంబాబు, బొల్లా లక్ష్మీనారాయణ, మారం శ్రీనివాస్, చిలుకూరి శ్యామ్, కోడి జనార్ధన్, నాగేందర్, రమేష్, రాపోలు భాస్కర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కొనుగోలుకు మన ఇసుక వాహనం

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి , ఏప్రిల్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్థానిక గృహ నిర్మాణదారులు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను సరఫరా చేయుటకు ప్రభుత్వం "మన ఇసుక -- వాహనం" ఆన్లైన్ విధానాన్ని అమలు పరచినది. ఈ విధానంలో భాగంగా, ఇసుక అవసరమున్న వినియోగదారులు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన పోర్టల్: http://tgmiv.cgg.gov.in దరఖాస్తు ప్రక్రియలో, వినియోగదారులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత పంచాయతీ సెక్రటరీ దరఖాస్తును పరిశీలించి తహసీల్దార్ కి పంపిస్తారు. తహసీల్దార్ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి మంజూరు చేస్తారు. అనుమతి వచ్చిన తరువాత దరఖాస్తుదారుడు ఆన్లైన్‌లో చెల్లింపు (పేమెంట్) చేయాలి. అనంతరం, అనుమతి పొందిన ఇసుక అమ్మకం జరిగే ప్రాంతం నకు ట్రాక్టర్‌తో వెళ్లి, సంబంధిత అధికారికి తనకు వచ్చిన క్యూ ఆర్కోడ్‌ను చూపించి ఇసుకను నింపు కొని వెళ్లవచ్చు. ప్రభుత్వ అవసరాల కోసం ఇసుక ను సంబంధిత ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారి దరఖాస్తును ఆన్లైన్ లో చేయవలసి ఉంటది. ధరల వివరాలు ఈ క్రింద తెలుపనైనది. ఇందిరమ్మ ఇల్లు - రూ. 14.2. స్థానిక గృహ నిర్మాణదారులు -రూ. 900. ప్రభుత్వ పనులు- రూ. 660. చెల్లించవలసి ఉంటది. ఒక వేల ఏదైనా కారణం చేత ఇసుక సరఫరా కాకపోతే ఇసుక రీచును మార్చుకొనే వెసులుబాటు కూడా ఉన్నది. ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు పరచడం ద్వారా ఇసుక సరఫరాలో పారదర్శకత, సమర్థత మరియు సామాన్య ప్రజలకు సులభతరం చేయడమే



లక్ష్యంగా పెట్టుకున్నది. అందువల్ల, ఇకపై ఇసుక అవసరమున్న వినియోగదారులు తప్పనిసరిగా ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసి, సంబంధిత అనుమతులు పొందిన తరువాత మాత్రమే ఇసుకను పొందవలసిందిగా కలెక్టర్ ఆశిష్ శాంగ్వాన్ తెలిపారు.

## కక్షసాధింపుతో పచ్చి అబద్దపు ఆరోపణలు చేస్తున్నారు

-శ్రీనిధి రికవరీ శాతం 18 నుంచి 85 శాతానికి పెంచింది

-మొండి బకాయిలను వసూలు చెయ్యడమే నేను చేసిన తప్పు..!

-విలేకరుల సమావేశంలో వివోఏ ముత్యాల సరిత, వివిధ సంఘాల సభ్యులు వెల్లడి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 4:(తెలంగాణ పత్రిక):-

మహిళా స్వయం సహాయక సంఘాల రికవరీలను మెరుగుపరిచే క్రమంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన వివోఏ ముత్యాల సరిత ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నల్గొండ జిల్లా, వేములపల్లి మండలము లక్ష్మీదేవిగూడెం గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సరితా మాట్లాడారు...గ్రామంలోని మహిళల స్వయం సహాయక సంఘాల రికవరీలను మెరుగుపరిచే క్రమంలో తాను కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడంతో కొంతమంది అసంతృప్తి వ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని పేర్కొన్నారు. మొండి బకాయిలను వసూలు చేయడం తప్ప తనవద్ద ఎలాంటి అక్రమాలు లేవని స్పష్టం చేశారు. నా పై, అధికారుల పై పచ్చి అబద్దపు ఆరోపణలు చేస్తున్నారు.. నేను సిసి పి గోపి సార్‌కు లంచం ఇచ్చినట్లు, ఆమనగల్లు, లష్మిదేవిగూడెం సర్పంచులు




నాకు సపోర్ట్ చేస్తున్నట్లు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఖండించారు. అలాగే గతంలో పనిచేసిన పిచ్చమ్మ మేడం, రమణయ్య సార్‌ల ట్రాన్స్‌ఫర్‌ను తానే చేయించిందని ప్రచారం చేయడం అవాస్తవమని తెలిపారు. ఒక సాధారణ వివోఏగా అలాంటి అధికారాలు తనకు లేవని ఆమె స్పష్టం చేశారు. ఇకపోతే లీడర్లకు ఓటు వేయమని ఒక్కొక్కరికి రూ. 10,000 ఇచ్చినట్లు చేస్తున్న ఆరోపణలు కూడా పూర్తిగా అబద్ధమని పేర్కొన్నారు. అదేవిధంగా కోడి పిల్లలు అమ్ముకున్నట్లు ప్రచారం చేయడం కూడా అసత్యమని ఆమె మండిపడ్డారు. శ్రీనిధి రికవరీ శాతం 18 నుంచి 85 శాతానికి పెంచింది. ఈ సందర్భంగా వివిదా సంఘం సభ్యులు,అధ్యక్షులు ఇటీవల జరిగిన పరిణామాలను వివరించిన మాట్లాడారు... గత రెండు రోజుల క్రితం అధికారుల సమక్షంలో విచారణ నిర్వహించి, సంఘాల అధ్యక్షుల ద్వారా ఓటింగ్ చేపట్టారని చెప్పారు. ఆ ప్రక్రియలో వివోఏ ఎలాంటి తప్పు



చేయలేదని అధికారులు నిర్ణయించి, మళ్లీ వివోఏ గా సరితాను నియమించి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మొత్తం 35 సంఘాలు ఉండగా అందులో సంపూర్ణంగా 22 సంఘాలు పని చేస్తున్నాయి అయితే ఈ సమావేశంలో 17 సంఘాలు తనకు మెజార్టీ మద్దతు తెలిపాయని, అదే రోజు అధికారుల సమక్షంలోనే తాను మళ్లీ ఏకగ్రీవంగా కొనసాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. తనపై కక్షసాధింపుగా కొంతమంది కావాలని మీడియా, పత్రికా విలేకరుల ముందు తప్పుగా మాట్లాడుతున్నారని వారు ఆరోపించారు. రికవరీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నప్పటికీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం బాధాకరమని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముత్యాల వెంకటమ్మ, లింగమ్మ, నవ్య, మౌనిక, సుజాత, రత్నబాయి తదితరులు పాల్గొన్నారు...

## నాపై వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవం

-వివో ఏ ముత్యాల సరిత

వేములపల్లి ఏప్రిల్ 4 ( తెలంగాణ పత్రిక)

తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామ వివో ఏ సరిత అన్నారు. శనివారం వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం లీడర్లు సభ్యులతో కలిసి మాట్లాడారు. నేను 2019లో వివోఏ గా ఎన్నికయ్యాను అప్పటినుండి సమ భావన సంఘాల అభివృద్ధికి పనిచేసేనే తప్ప ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదన్నారు. ఒకవేళ నాపై వస్తున్న ఆరోపణలు నిజమైనట్లు నిరూపిస్తే నేనే విఓఏ పదవి నుండి తొలగిపోతానని అన్నారు. నేను విఓఏ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు సంఘంలో అప్పుల రికవరీ 19శాతం గా ఉంది ఇప్పుడు 85% వరకు అప్పులను క్లియర్ చేయించి ఎన్ పి ఏ లేకుండా



చేశాను. సంఘం అప్పులను ఎప్పటికప్పుడు బకాయిలు లేకుండా చెల్లించాలని కొన్ని సంఘాలకు సూచించడంతో వారు నాపై కక్ష సాధింపుగా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నేను ఐకెపి సెంటర్లలో గాని బ్యాంకు లోన్లు ఇప్పించే విషయంలో కానీ తప్పు చేశానని అక్రమాలకు పాల్పడ్డాడని అధికారులు ధృవీకరిస్తే వారు వేస్తున్న ఏ శిక్షకైనా నేను సిద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ కోసం హత్య.. నిందితుడిని రిమాండ్ కి తరలింపు

**-కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి**

కామారెడ్డి ,ఏప్రిల్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సెల్ ఫోన్ కోసం తోటి కూలినే హత్య చేసి పరారైన నిందితుడిని పట్టుకొని శనివారం అరెస్ట్ చేసే రిమాండ్ కి తరలించినట్టు కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పీ చైతన్యరెడ్డి తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలను ఆమె మీడియాకి వెల్లడించారు. కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో గత ఫిబ్రవరిలో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేవలం మొబైల్ ఫోన్, నగదు కోసం తోటి కూలీని అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. గత ఫిబ్రవరి 12న రాత్రి సమయంలో, కామారెడ్డి బస్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొబైల్ ఫోన్ విషయం పై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో మహారాష్ట్రలోని అర్ని తలోక్ జిల్లా పంగిడి కి చెందిన నిందితుడు ఆకాష్ నాగురావ్ కోవె బాధితుడైన శ్రీనివాస్ (కూలీ) ముఖం, ఛాతిపై విచక్షణారహితంగా దాడి చేసి, కింద పడేసి చంపాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్, రూ.300 నగదును దోచుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఈ విషయం పై బస్టాండ్ కంట్రోలర్ షెర్ల సత్య గౌడ్ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు




నిందితుడిని పట్టుకుని విచారించగాఅతను తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిని కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు.

## గ్రామ సెక్రటరీ లకు సహకారంగా వంతుల వారి గ్రామ సేవకులనందరినీ యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

కామారెడ్డి ,ఏప్రిల్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలో జరిగిన గ్రామ సేవకుల సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు గ్రామాలలో గ్రామ సెక్రెటరీ కానీ జీపీఓ కానీ ఏ అధికారులు ఉన్నా రైతులకు పంట నీరు వదలడానికి నీరడీ పని వాళ్లు అధికారులకు భూముల సర్వేలలో కానీ గ్రామంలో ఎలాంటి అవసరాలు వచ్చినా సుంకరి పని వాళ్లు కచ్చితంగా అవసరం ఉంటుందని రాష్ట్ర ప్రజల కామారెడ్డి జిల్లా ప్రజల రైతుల అవసరాలు పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా వంతుల వారి గ్రామ సేవకును అందరినీ కూడా మళ్లీ గ్రామాలలో ఏదైతే వంతుల వారి పని సుంకర పని చేస్తూ ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సహకరించే సుంకర పని వారికి గతంలో ఏదైతే వంతుల వారి సిస్టం ఉండెనో అదే పద్ధతిలో మళ్లీ వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని సిఐటియుగా ఈ సమావేశం డిమాండ్ చేస్తున్నది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పైన ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది కావున కామారెడ్డి




జిల్లాలోని వంతుల వారి సుంకరి పనివారు నీరడీ పనివారు అందరూ కూడా సోమవారము ఉదయం 10 గంటల వరకు కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్వీర్, నేరడి సాయిలు, అనిల్, గోపి, సాయిలు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

# రబీ యాసంగి 2025-26 వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష

కామారెడ్డి ,ఏప్రిల్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రబీ యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కామారెడ్డి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలను ముందస్తుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం: గ్రేడ్-1 వరికి క్వింటాలుకు రూ. 2389 సాధారణ రకం వరికి క్వింటాలుకు రూ. 2369 అని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, వేగం కోసం ఫ్యాక్స్, ఐకేపీ సిబ్బంది, ఇతర సంబంధిత సిబ్బందికి ప్రోక్యూర్మెంట్ యాప్ వినియోగంపై





ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యాప్ వినియోగం, నమోదు విధానం, ధాన్యం రికార్డింగ్, చెల్లింపుల ప్రక్రియలపై వివరమైన శిక్షణ పొందారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తగిన సదుపాయాలు కల్పించాలని, ధాన్యం తూకం, నిల్వ, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చూడాలని, ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చరవతో మానసిక రోగి మంచిగా మారి కుటుంబంతో మమేకం

కామారెడ్డి ,ఏప్రిల్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని )

మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరోసారి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. తేది 31-03-2026 న రోడ్డు పై నిరాశ్రయంగా తిరుగుతున్న ఒక గుర్తు తెలియని మానసిక అస్వస్థత గల వ్యక్తిని స్వయంగా గుర్తించిన జిల్లా కలెక్టర్ అతనికి తక్షణమే సహాయం అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ని ఆదేశించారు. కలెక్టర్ మానవతా దృక్పథంతో ప్రారంభమైన ఈ చర్య ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని తీసుకొచ్చింది. జిల్లా సంక్షేమ అధికారి పర్యవేక్షణలో ప్రభుత్వ వృద్ధాశ్రమ సిబ్బంది ఆ వ్యక్తిని సంరక్షణలోకి తీసుకుని, అతనికి ఆహారం, శుభ్రత, వైద్య సేవలు అందించారు. జగిత్యాల జిల్లా వాసి అయిన అతనికి సేవలు అందిస్తూ, వైద్య పరీక్షలు చేయించి, శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించి, కొత్త జీవితం ఇచ్చారు. అతని ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన చికిత్స అందించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారు శనివారం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ను బంధువులు కలసి 25 సంవత్సరాల తరువాత తమ కుటుంబ సభ్యుని తిరిగి పొందిన ఆనందంలో, జిల్లా కలెక్టర్ గారి మానవత్వాన్ని కొనియాడుతూ ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ సంఘటన ద్వారా జిల్లా కలెక్టర్ మానవత్వం, సేవా భావం, బాధ్యతాయుత పరిపాలనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

# ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఏప్రిల్ 4, (తెలంగాణ పత్రిక )

ఉమ్మడిఖమ్మం జిల్లాలో ప్రజా నాయకత్వానికి కొత్త అర్థం ఇచ్చిన వ్యక్తిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేరు మార్మోగుతోంది. రాజకీయాల్లో నిష్కళంకత, ప్రజల పట్ల నిబద్ధత, అభివృద్ధి పట్ల అంకితభావం ఈ మూడు లక్షణాల సమ్మేళనం ఆయన నాయకత్వాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ప్రజల సమస్యలపై ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి నుంచి యువతకు అవకాశాలు కల్పించడం వరకు, ప్రతి అంశంలో ఆయన తీసుకున్న చర్యలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయి. సంక్షోభ సమయంలో ప్రజలతో కలిసి నిలబడే ధైర్యం, ఎలాంటి ఒత్తిడులకైనా తలవంచని నాయకత్వం ఇవే ఆయనను ఇతరుల నుంచి భిన్నంగా నిలబెడుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని ఆరోపణలు చేసినా, ప్రజల్లో ఆయనకు ఉన్న మద్దతు మాత్రం రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. నాయకుడు అంటే ప్రజల కోసం పని చేయాలి" అనే సిద్ధాంతాన్ని ఆయన ఆచరణలో చూపిస్తున్నారని స్థానికులు గర్వంగా చెబుతున్నారు. అందుకే ఖమ్మం రాజకీయాల్లో పొంగులేటి శ్రీనివాస రెడీ ఒక శక్తిగా మారారని విశ్లేషకులు భావిస్తున్నారు.



## బోధన్ మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



తెలంగాణ పత్రిక బోధన్ ఏప్రిల్ 4

బోధన్ మండలంలోని గ్రూప్-డి సందర్భంగా క్రైస్తవులు ప్రార్థనలు చేసుకుంటూ పాటలు పాడుకుంటూ చర్చిలలో చాలా ఘనంగా జరుపుకున్నారు పట్టణ ప్రజలు మరియు గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలు గుడ్ ఫ్రైడే సందర్భంగా బోధన శక ర్ నగర్ చర్చిలో క్రైస్తవులు పాటలు పాడుకుంటూ ప్రార్థనలు చేసుకుంటూ యేసయ్య యేసయ్య అంటూ భజన కీర్తనలు మరియు వారి పాస్టర్ ద్వారా పాటలు పాడడం యేసయ్యను గుర్తు చేసుకోవడం ఒక దేవుడు మనిషి రూపంలో ఉన్నటువంటి వాడు మన అందరిలో ఉన్నాడు అంటూ సంబోధించాడు ప్రేమ శాంతి తో కూడిన రాజ్యాన్ని ఏసుక్రీస్తు మళ్ళీ తిరిగి వస్తాడని పాస్టర్ చెప్పడం జరిగింది అందరూ కలిసి పాటలు భజన కీర్తనలు చేస్తూ హల్లెలూయ హల్లెలూయ అంటూ అనంతరం కేక్ కట్ చేసుకుంటూ ఘనంగా గుడ్ ఫ్రైడే ను జరుపుకున్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 04, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నుజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారంసందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నిర్వహణ, పలు రికార్డులు, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే, గతంలో హాస్టల్‌లో త్రాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో రూ. 2.00 లక్షల వ్యయంతో బోర్‌వెల్, పంప్‌సెట్ ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారులు వివరించారు. ప్రస్తుతం త్రాగునీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఆర్ఓ, ఎంపీడీవో, కమిషనర్, రీజినల్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక సమాచారం సేకరించిన సిట్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 4



ముగిసిన మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ. రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మలను కోర్టులో హాజరుపర్చిన సిట్. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక సమాచారం సేకరించిన సిట్. పైలట్ రోహిత్ రెడ్డి డ్రగ్స్ సంబంధాలపై కూపీ లాగిన సిట్ అధికారులు. రోహిత్ రెడ్డికి డ్రగ్ పెడ్లర్స్ తో ఉన్న సంబంధాలపై సిట్ ఆరా. గత ఐదు నెలల్లో పది సార్లు రోహిత్ రెడ్డి దుబాయ్ వెళ్లినట్లు గుర్తింపు. దుబాయ్ లో కూడా డ్రగ్స్ పార్టీపై వివరాలు సేకరించిన సిట్

## రన్ ఫర్ జీసస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

తెలంగాణ పత్రిక వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 4



ఆరోగ్యం,భక్తి భావం కలిగిన రన్ ఫర్ జీసస్ ఎమ్మెల్యే నాయిని జదీజ చర్చ్ హనుమకొండ. ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వరంగల్ త్రీ నగరాల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత కలగలిపిన ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు.

# 'ఆదిపురుష్' లాంటి తప్పుచేయకండి: విందూ దారా సింగ్

దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో, దివంగత నటుడు దారాసింగ్ కుమారుడు విందు దారాసింగ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. గతంలో రామానంద్ సాగర్ 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడిగా మెప్పించిన దారాసింగ్ వారసుడిగా విందూ దారాసింగ్ ఈ కొత్త చిత్రంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూనే, గత చేదు అనుభవాలను గుర్తు చేశారు. "రామానంద్ సాగర్ తీసిన రామాయణం ఒక చరిత్ర. అది ఎప్పటికీ నంబర్ వన్. నితీష్ తివారీ సినిమా ఆ స్థాయిని అందుకుంటే రికార్డులు తిరగరాయడం ఖాయం" అని విందూ దారాసింగ్ అన్నారు. ఇదే సమయంలో కొంతకాలం కిందట వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఆయన తీవ్రంగా విమర్శించారు. "ఆదిపురుష్ ట్రైలర్ చూడగానే అది ఫ్లాప్ అని నాకు అర్థమైపోయింది. అందులో అసలు ఏం చూపించారో ఎవరికీ అర్థం కాలేదు. ముఖ్యంగా హనుమంతుడి వంటి పవిత్ర పాత్రల విషయంలో అనవసర మార్పులు చేయకూడదు" అని పేర్కొన్నారు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి పక్కకు జరిగినా, పాత్రలను అసురుల తరహాలో వికృతంగా చూపించినా జనాలు అస్సలు అంగీకరించరని స్పష్టం చేశారు. ఇక, రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న



రామాయణ్ చిత్రం విశేషాలు చూస్తే... దాదాపు రూ. 4 వేల కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మాత నమిత్ మల్హోత్రా ఈ పౌరాణిక దృశ్యకావ్యాన్ని నిర్మిస్తున్నారు. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా కన్నడ స్టార్ యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్ర మొదటి భాగం 2026 దీపావళి కానుకగా విడుదల కానుంది. రెండో భాగం 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'బైకర్' పై నాగార్జున ప్రశంసల వర్షం.



శర్వానంద్ హీరోగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రం పై అగ్ర నటుడు అక్కినేని నాగార్జున ప్రశంసల వర్షం కురిపించారు. ఏప్రిల్ 3న విడుదలై మంచి టాక్‌తో ప్రదర్శితమవుతున్న ఈ సినిమాను వీక్షించిన ఆయన, తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "కుటుంబ భావోద్వేగాలు, బంధాలను 'బైకర్' చిత్రం చాలా అందంగా సెలబ్రేట్ చేసింది. ముఖ్యంగా రేసింగ్ సన్నివేశాలు, క్లైమాక్స్ తప్పక చూడాలి. సాంకేతికంగా సినిమా ఎంతో ఉన్నతంగా ఉంది" అని నాగార్జున పేర్కొన్నారు. ఈ చిత్ర దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర పై నాగార్జున ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. "అభిలాష్ మా అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా విద్యార్థి కావడం నాకు చాలా గర్వంగా ఉంది. ఇంత పరిణతితో ఈ కథను తెరకెక్కించినందుకు దర్శకుడికి, చిత్ర బృందానికి నా అభినందనలు" అని తెలిపారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి స్టార్ హీరో నుంచి ప్రశంసలు దక్కడంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

## 'జైలర్ 2' పై రజనీకాంత్ బిగ్ అప్‌డేట్



సూపర్ స్టార్ రజనీకాంత్ తన చిత్రం 'జైలర్ 2' పై కీలక అప్‌డేట్ ఇచ్చారు. శనివారం ఎయిర్‌పోర్ట్‌లో మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ, ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉందని వెల్లడించారు. చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ త్వరలోనే విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. 2023 ఆగస్టులో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'జైలర్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కు తున్న ఈ చిత్రం పై అభిమానుల్లో భారీ అంచనాలు న్నాయి. తొలి భాగం విజయంలో కీలక పాత్ర పోషించిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ సీక్వెల్‌కు కూడా సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో రమ్యకృష్ణ, మిర్నా మీనన్ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, తమిళ నటుడు విజయ్ సేతుపతి కూడా ఈ సీక్వెల్‌లో నటించినట్లు సమాచారం. దీంతో 'జైలర్ 2 'పై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే ఎన్నికల గురించి ప్రజలకు ఏం చెబుతారని మీడియా అడగ్గా, రజనీకాంత్ కేవలం నవ్వుతూ ఆ ప్రశ్నకు సమాధానం దాటవేశారు. లోకనాయకుడు కమల్ హాసన్‌తో కలిసి నటించబోయే సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందని ప్రశ్నించగా, ఆ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో మొదలవుతుందని స్పష్టం చేశారు.

## ఆది సాయికుమార్ కొత్త చిత్రం... 'సైరాభాను'




యంగ్ హీరో ఆది సాయికుమార్ తన కొత్త సినిమాను అధికారికం గా ప్రారంభించారు. ఫణి కృష్ణ సిరికి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ఇటీవలే 'కె-ర్యాంప్' చిత్రంతో సంచలన విజయం అందుకున్న ప్రముఖ నిర్మాత రాజేష్ దండా తన హాస్య మూవీస్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఆది సాయికుమార్ సరసన బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గులాబీ రంగు మేఘం, దాని కింద 'ప్రేమ, విశ్వాసం, విధికి సంబంధించిన ఒక సరదా ప్రయాణం' అనే ట్యాగ్‌లైన్‌తో రొమాంటిక్ ఫీల్‌ను కలిగిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఇది ఒక హిందూ-ముస్లిం ప్రేమకథ అని, వినోదభరితంగా సాగుతుందని తెలుస్తోంది. రాజమండ్రి, హైదరాబాద్ నగరాల నేపథ్యంలో కథ నడుస్తుంది. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిరణ్ అబ్బవరం, రామ్ అబ్బరాజు, కోన వెంకట్ తదితరులు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'శంబాల'తో కెరీర్‌లో మంచి హిట్ అందుకున్న ఆది సాయికుమార్, ప్రస్తుతం కథాబలం ఉన్న కమర్షియల్ చిత్రాలను ఎంచుకుంటున్నారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## సినిమాలకు రివ్యూలు రాసేవారి పై జీవిత రాజశేఖర్ ఆగ్రహం

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, సీనియర్ హీరో రాజశేఖర్ కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ యాక్షన్ డ్రామా 'బైకర్' బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఏప్రిల్ 3న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటి, నిర్మాత జీవిత రాజశేఖర్ రివ్యూయర్లపై చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు ఫిలిం నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. 'బైకర్' సినిమా విజయోత్సవ సభలో జీవిత రాజశేఖర్ సినిమా రివ్యూల తీరుపై తన అసహనాన్ని వ్యక్తం చేశారు. సినిమా విశ్లేషణల విషయంలో రివ్యూయర్లు అనుసరిస్తున్న ధోరణిని జీవిత తప్పుబట్టారు. "సినిమాలో సెంటిమెంట్ ఎక్కువగా ఉంటే మెలోడ్రామా అని తీసిపారేస్తారు. అదే స్టైలిష్‌గా తీస్తే డెప్త్ లేదని అంటారు. అసలు ఏది నమ్మాలో మాకు అర్థం కావడం లేదు. సినిమా ఎలా తీయాలో ఇక రివ్యూయర్లనే అడుగుదామా అనిపిస్తోంది" అంటూ మండిపడ్డారు. ఒక సినిమా వెనుక వందలాది మంది కష్టం, కోట్లాది రూపాయల పెట్టుబడి ఉంటుందని జీవిత గుర్తుచేశారు. రివ్యూలు చూసి నిర్ణయించుకోకుండా, ప్రేక్షకులు స్వయంగా థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "నేను 'బతుకు జట్కాబండి' వంటి షోలు చేసినప్పుడు ఎన్నో వాస్తవ ఎమోషన్స్ చూశాను. 'బైకర్' సినిమాలో శర్వానంద్, రాజశేఖర్ గారు తమ కళ్లతోనే ఆ భావోద్వేగాలను అద్భుతంగా పలికించారు" అని కొనియాడారు. షూటింగ్ ప్రారంభం నుంచి యూనిట్‌తో పాటే ప్రయాణించానని, దర్శకుడు అభిలాష్ రెడ్డి పడిన కష్టం తనకు




తెలుసని, అందుకే థియేటర్‌లో కనురెప్ప వేయకుండా సినిమా చూశానని ప్రశంసించారు. చివరగా ఆమె ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు. ఎవరితోనైనా మనస్పర్థలు ఉంటే మనసు విప్పి మాట్లాడుకోవాలని, ఎవరినీ దూరం పెట్టకుండా అందరితో సంతోషంగా ఉండటమే అసలైన జీవితమని పేర్కొన్నారు.

## 'బాహుబలి' రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్ 2':
## రానా ఆసక్తికర వ్యాఖ్యలు!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రస్తుతం 'ధురంధర్ 2' ప్రభంజనం కొనసాగుతోంది. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తున్న ఈ చిత్రం, తాజాగా 'బాహుబలి' నెలకొల్పిన రికార్డులను సైతం అధిగమించడం విశేషం. నార్త్ అమెరికాలో సుదీర్ఘ కాలంగా 'బాహుబలి' పేరిట ఉన్న అత్యధిక వసూళ్ల రికార్డును 'ధురంధర్ 2' తాజాగా బ్రేక్ చేసింది. ఈ చిత్రం ఇప్పటికే రూ. 1,500 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త చరిత్ర సృష్టించింది. కేవలం ఇండియాలోనే ఈ సినిమా రూ. 1,100 కోట్లు వసూలు చేసినట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది. ఈ విజయంపై రానా స్పందిస్తూ... ""ధురంధర్ 2' సాధిస్తున్న రికార్డులు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. బాహుబలి రికార్డును ఇది సొంతం చేసుకోవడం గొప్ప విషయం. ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలి, ఎన్నో రికార్డులు తిరగరాయాలి. అయితే ఎన్ని సినిమాలు వచ్చినా, దేని ప్రత్యేకత దానిదే" అని పేర్కొన్నారు. కొరియన్ సినిమాల తరహాలో మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే స్థానిక కథలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందని ఆయన విశ్లేషించారు. అత్యంత వేగంగా ఈ స్థాయి వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచిన 'ధురంధర్ 2' పై ఇప్పటికే దర్శకధీరుడు రాజమౌళి, మహేశ్ బాబు, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ వంటి ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపించారు. నిర్మాత శోభు యార్లగడ్డ కూడా ఈ చిత్ర విజయాన్ని అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## 'పెద్ది' వాయిదా పుకార్లకు చెక్.. రిలీజ్ డేట్ పై ఫుల్ క్లారిటీ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ చిత్రం వాయిదా పడుతోందంటూ వచ్చిన ప్రచారానికి రామ్ చరణ్ స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. అనుకున్న తేదీకే, అంటే ఏప్రిల్ 30నే 'పెద్ది' థియేటర్లలోకి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల 'రాకాస' సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి ఇంకా 20 రోజుల షూటింగ్, ఒక ఐటెం సాంగ్ చిత్రీకరణ మిగిలి ఉండటంతో సినిమా వాయిదా పడుతుందని ఫిలింనగర్‌లో జోరుగా ప్రచారం జరిగింది. దీనికి తోడు హనుమాన్ జయంతి సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో రిలీజ్ డేట్ లేకపోవడంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. అయితే, ఈ పుకార్లలో వాస్తవం లేదని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం శరవేగంగా ప్యాచ్ వర్క్ పూర్తి చేస్తున్నామని, కేవలం వారం రోజుల్లోనే ఐటెం సాంగ్‌తో సహా మిగిలిన చిత్రీకరణను ముగించి, పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసే పనిలో నిమగ్నమయ్యామని మేకర్స్ తెలిపారు. విడుదల పై వస్తున్న ఊహాగానాలను డిస్ట్రిబ్యూటర్ వర్గాలు కూడా ఖండిస్తున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లు ఇప్పటికే ప్రమోషన్లు ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నెల 8వ తేదీ నుంచే 'పెద్ది' ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలుకానున్నాయి. దీంతో ఏప్రిల్ 30న సినిమా రావడం దాదాపు ఖాయమైనట్లేనని స్పష్టమవుతోంది. శ్రీరామనవమికి విడుదలైన 'పహిల్వాన్' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న పూర్తిస్థాయి గ్రామీణ క్రీడా నేపథ్య చిత్రం కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ 'అచ్చియ్యమ్మ'గా కథానాయిక పాత్ర పోషిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ 'గౌర్నాయుడు'గా, జగపతి బాబు 'అప్పలసూరి'గా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నాయి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143